# యదేచ్ఛగా కల్తీ పాల విక్రయాలు





**-గేదెలకు కలుషిత మూసీ నీళ్లు, పచ్చిగడ్డి**
**-డెయిరీల నుంచి కల్తీ పాలు**
**-మొద్దునిద్రలో డెయిరీ నాణ్యత నియంత్రణ విభాగం**

**హైదరాబాద్ మార్చి 21 ప్రభాతవార్త**

పాలు ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఒక పక్క వైద్యులు చెబుతుండగా, కాని వీటిలో కల్తీ తీవ్రం కావడంతో అనారోగ్యంతో గురవుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఆరోగ్యం కోసం పాలు తాగాలని వైద్యులు చెబుతుంటే, ప్రస్తుతం కల్తీ ఎక్కువ కావడంతో సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా చిన్న పిల్లలకు, లోకం తెలియని పసికందులకు కూడా ఈ కల్తీ, విషరసాయనాల పాలను తాగించే పరిస్థితి రావడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఈ విష రసాయనాల పాలను తాగితే పిల్లల్లో హార్మోన్ల సమతుల్యత లోపించడంతో పాటు ఆడవారిలో గర్భదార శక్తి, మగవారిలో పునరుత్పత్తి అవకాశాలు తగ్గిపోతాయని వైద్యులు చెబుతున్నారు. పాలల్లో విషరసాయనాల కల్తీ విచ్చలవిడిగా కల్తీ చేసి విక్రయించే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోం ది. రైతుల వద్ద పశువుల పాక ల్లో అపరిశుభ్రత వల్ల వీధి వ్యాపారుల పాలు కల్తీ చేయడం ఒక ఎత్తైతే... టోకుగా ట్యాంకర్ల కొద్ది విక్రయించే డైయిరీల్లో సైతం పాడైన పాలను విక్రయాలకు పంపుతున్నారు. కల్తీ పాలని గుర్తించి గుర్తించి ట్యాంకర్లను వెనక్కి పంపితే నేరుగా అవే పాలను మార్కెట్ లోకి తీసుకెళ్లి యధేచ్ఛగా విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రజారోగ్యాన్ని గాలికొదిలి ముఖ్యంగా చిన్న పిల్లలకు, లోకం తెలియని పసికందులకు ఇలా కల్తీ పాలు విక్రయిస్తుండడంతో ఇలాంటి దారుణాలను అరికట్టడానికి పటిష్టమైన యంత్రాంగం లేకపోవడానికి కల్తీకి ప్రధాన కారణంగా చెప్ప వచ్చు. పాల కల్తీని అరికట్టేందుకు పటిష్టమైన ప్రభుత్వ యంత్రాంగం లేకపోవడంతో ప్రజారోగ్యం కాపాడడం ఇబ్బందికరంగా మారిందది. ఆహార భద్రతా చట్టం ప్రకారం పాలల్లో నీటిని సహా ఏమి కలిపినా నేరం. అందుకు బాధ్యులైన వారిని ప్రభుత్వం శిక్షంచాలి. అయినా నీటిని మొద లుకుని ఏకంగా విషపూరిత రసాయనాలు సైతం కలిపి ప్రజలకు విక్రయిస్తున్నారు. కొందరు చిన్న వ్యాపారులు దురాశతో ఏకంగా యూరియాతో కృత్రిమ పాలను కలిపి హోటళ్ళకు, ఇళ్లలో అమ్ముతున్న వారిపై గతంలో కొన్ని కేసులు కూడా నమోదు కావడం గమనార్హం. అలాగే పరిశ్రమలు వదిలే అత్యంత విషపూరిత రసాయనాలతో మూసీ జలాలు కలుషితమవుతున్నాయి. ఇవే జలాల్లోకి నిత్యం పాడి పశువులను తొలుతుంటారు.

ఆ నీటిని తాగే పాడి గెదెలు ఇచ్చే పాలలో స్వచ్ఛత ఉండదు. మూసీ మురుగులో తిరిగే గేదెల కారణంగా సైతం పాలు కల్తీ అవుతున్నాయి. ఈ మురుగులో తిరిగి వచ్చిన గెదె పొదుగును వేడినీళ్ళతో శుభ్రం చేయకపోతే అక్కడుంటే బ్యాక్టీరియా, రసాయనాలు నేరుగా పాలు పిండే సమయంలో కలుస్తాయి. సాధారణంగా ప్రతి పెద్దడెయిరీలో నాణ్యత నియంత్రణ విభాగం ఉంటుంది. డెయిరీకి వచ్చే పాల నాణ్యతను విధిగా తనిఖీ చేసిన తర్వాత అమ్మకాలకు అనుమతించాలి. కానీ ఇప్పటివరకు ఏ పెద్ద డెయిరీ వారు సైతం నెలకు ఎన్ని పాలను సేకరించాలి, నాణ్యత లేక ఎన్ని లీటర్లను తిరస్కరించారనే వివరాలను ప్రజలకు వెల్లడించే పరిస్థితి నేటికి కనిపించలేదు. 'విజయ' పాల డెయిరీకి హైదరాబాద్ లోని లాలాపేటలో ప్రధాన ప్లాంట్ ఉంది. ఇక్కడికి నిత్యం లక్షలాది లీటర్ల పాలు ట్యాంకర్లలో వస్తున్నాయి. వీటి నాణ్యతను పరీక్షించి ప్యాకింగ్‌కు పంపుతున్నారు. పాల సేకరణ, ప్యాకింగ్, ప్లాంట్ నిర్వహణ వంటి కార్యకలాపాలన్నీ ప్లాంట్‌లోనే జరుగుతున్నాయి. ప్రధాన ప్లాంట్ విజయ డెయిరీ వ్యాపారమంతా రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో జరుగుతోంది. గతంలో ట్యాక్లర్లలో నమూనాలను తీసుకుని నాణ్యత విభాగానికి పంపి పరిశీలిస్తే అనేక రకాల కల్తీ వ్యవహారాలు బయటపడ్డాయి. నాసిరకం పాలు తెచ్చారనే కారణంగా ట్యాంకర్లను తిరస్కరిస్తే అవే పాలను తెచ్చినవారు తిరిగి తీసుకెళ్లి బయట అమ్ముతునారని డెయిరీ అధికారులు తెలుపుతున్నారు. వాటిని తెచ్చిన వాటిని ప్రముఖ డెయిరీలతో పాటు విజయ డెయిరీ పాల సేకరణ కేంద్రాలు ఉండడం గమనార్హం. ఆ ట్యాంకర్లను తిరిగి తీసుకెళ్లి ఎక్కడ అమ్మారనేది తెలియది, సదరు అధికారులు తెలుపుతున్నారు. ఇలా కల్తీవని గుర్తించిన పాలను బయట ఎక్కడా అమ్మకుండా పారబోయాలి, కాని అలా ఎప్పుడు జరగడం లేదని వారు చెబుతున్నారు. విజయడెయిరీ ప్రభుత్వ పర్యవేక్షణలో పనిచేస్తున్నందున కల్తీ పాలు తెచ్చిన ట్యాంకర్లను తీసుకోకూడదని గట్టిగా చెప్పి వెనక్కి పంపుతున్నారు. కాని ఇతర వ్యాపారులు ఏదో రకంగా పాలను అమ్ముకోకపోతే నష్టపోతామని వాటిని హోటళ్ళు, ఇతర వ్యాపార అవసరాలకు టోకుగా అమ్ముతున్నారు. గత రెండు నెలలో డెయిరీ పట్టుకున్న పాల కల్తీ ట్యాంకర్లు వచ్చిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అదే విధంగా ప్యాకెట్‌లోని పాలను ఏ తేదీలోగా ప్రజలు వాడాలో తెలుపుతూ స్పష్టంగా ప్యాక్‌పై ముద్రించాల్సి ఉండగా, షాపులో ఉన్న తేదీనే ప్యాకెట్లపై ముద్రించి ఉంటుంది. అంటే ఆ ప్యాకెట్ల లోని పాలను అదే రోజు వాడాలి లేదా మరుసటి రోజు పారబోయాలి. ఫ్రీజ్‌లో ఉంచుకుని మరుసటి రోజు వాడినా ప్రమాదమేనని డెయిరీ అధికారులు తెలుపుతున్నారు. ఏ డెయిరీ పాల ప్యాకేట్ కొన్నా ప్రజలెవరూ పొరపాటున కూడా పచ్చిపాలు తాగరాదు. బ్యాక్టీరియా అధికంగా ఉంటున్నందున నేరుగా కడుపులో ప్రభావం పడుతుంది. బాగా మరిగేలా కాచిన తర్వాతే తాగాలి. సాధారణ ఫ్రిజ్‌లో నిల్వ ఉంచి మర్నాడు వాడకూడదు. పాలను ఎక్కువగా రసాయనాలతో కల్తీ చేస్తున్నందున ప్రజలు తేదీ చూసి కొనాలని డెయిరీ అధికారులు చెబుతున్నారు. కొందరికి కల్తీ చేయడం అలవాటుగామారిందని, దీని ఎదుర్కొవాలంటే ప్రజల్లో చైతన్యం రావడంతో పాటు పాలప్యాకేట్ ఖరీదు చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకుని ఖరీదు చేయాలని చెబుతున్నారు.

### కల్తీపాలు తాగితే పిల్లల ఎదుగుదల తగ్గుతుంది -డాక్టర్ ఎం.రంగయ్య

కల్తీపాలు తాగితే పసి పిల్లల్లో ఎదుగులదల తగ్గడంతో పాటు అధికంగా పెరగడం వంటి అసాధారణ లక్షణాలు కనిపిస్తాయి. కొంతమందది పిలలు అసలు పాలు తాగడం లేదని ఆసుపత్రికి తీసుకువస్తున్నంటారు, వారు కల్తీపాలు తాగినప్పుడు కడుపులో వచ్చే మార్పుల గురించి వివరంగా చెప్పలేక తాగడానికి విముఖ చూపుతుంటారు. పసి వయస్సు నుంచే కల్తీ పాలు తగిన పిల్లల ఎదుగుదలలో లోపాలు వల్ల పెద్దయ్యాకా సైతం అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. పాలలో గంజిపొడి, డిటర్జెంట్ల సోడా వంటివి కలిపి కల్తీ చేస్తున్నారు. వీటిని తాగే పిల్లల్లో జీర్ణక్రియ మందగించడమే కాకుండా, కిడ్నీలు, గుండె వ్యాధులకు గురవుతుంటారు.

## క్రీడలకు మోడీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత -కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



కిషన్‌రెడ్డి రైటప్: మెడల్స్ సాధించిన విద్యార్థులతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 21,ప్రభాతవార్త:** క్రీడలకు మోదీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. మెడల్స్ సాధించే క్రీడాకారులకు కేంద్ర ప్రభుత్వం చేయూతనందిస్తుందని పేర్కొన్నారు. క్రీడాకారులు మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకుని అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించి భారత కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుదిక్కుల చాటి చెప్పాలని కోరారు. ఇటీవల జర్మనీలో జరిగిన ఐక్య కల్నరి ఒలిం పిక్స్ పోటీలలో నగారిని చెందిన చెన్నై అమిత ఇంటర్నేషనల్ ఇనిస్యూట్ ఆఫ్ హోట ల్‌మేనేజ్‌మెంట్‌కు చెందిన శ్రేయ అనీష్, జగన్, పునిత్‌లు లైఫ్ కార్వింగ్ పోటీలలో గోల్డ్‌మెడల్, ఇదే కళాశాలకు చెందిన ఆకాశ్, అంకిష్ విద్యార్థులు సిల్వర్ మెడల్స్ సాధిం చిన సందర్భంగా బర్కత్‌పురాలోని బిజెపి నగర కార్యాలయంలో వీరిని కిషన్‌రెడ్డి అభి నందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మరింత పట్టుదలతో క్రీడల్లో రాణిస్తూ మరెన్నో పతకాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మా ట్లాడుతూ చాలాఏళ్లకు భారత్ ఈపోటీల్లో మెడల్స్ సాధించిందని 67దేశాల నుంచి 2400మంది క్రీడాకారులు ఈపోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశా ల చైర్మన్ భూమినాథన్, ప్రిన్సిపల్ చంద్రమోహన్, సిఈవో కవిత నందకుమార్, రీజినల్ హెడ్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై ముమ్మర దాడులు నిర్వహించిన సైబరాబాద్ ఎస్ఓటి బృందాలు



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం

**పేట్ బషీరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త**

సైబరాబాద్ ఎస్ఓటి బృందాలు కమీషనరేట్ వ్యాప్తంగా 8 పోలీస్ స్టేషన్‌ల ప్రాంతాలలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై దాడి చేసి, 796.05 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువు రూ. 7,47,368 ఉన్నట్లు గుర్తించారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే 480 లీటర్ల మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తుండగా ఎస్ఓటి మేడ్చల్ టీమ్ పట్టుకున్నారు. మెకిలా పోలీస్ స్టేషన్‌లో 45.2 లీటర్లు, రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో 94.78 లీటర్లు, పేస్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో 480 లీటర్లు, శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో 11.25 లీటర్లు, బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో 55.8 లీటర్లు, మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో 17.4 లీటర్లు, నందిగామ పోలీస్ స్టేషన్‌లో 19.14 లీటర్లు, దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో 6.43 లీటర్లను స్వాధీనం చేసుకున్నారు.

హైదరాబాద్ వార్త



# అవినీతి కొలతలు



**-తూనికలు,కొలతల శాఖలో అవినీతి అధికారులు**
**-ప్రజలను మోసం చేసే వ్యాపారులే వీరి టార్గెట్**
**-పెట్రోల్‌బంకులు, గోల్డ్‌షాప్‌లు, మాల్స్‌ల నుంచి లక్షల్లో వసూలు**
**-ఎంఆర్‌పి ట్యాంపరింగ్, లేబులింగ్, పరిమాణపు మోసాలే వీరి ఆదాయాలు**
**-ఏళ్లుగా ఒకేదగ్గర పాతుకుపోయిన పలువురు అసిస్టెంట్ కంట్రోలర్లు**
**-చూసీచూడనట్లుగా వ్యవహిస్తున్న ఉన్నతాధికారులు**

**హైదరాబాద్, మార్చి 21,ప్రభాతవార్త:**

దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లుగా తూనికల కొలతల శాఖలో పనిచేస్తున్న కొందరు అవినీతి అధికారులు షాపులను పంచేసుకుంటున్నారు. ప్రైవేట్ సిబ్బందితో అక్రమ వసూళ్ల చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారు. నగరంలో చాలా ప్రాంతాల్లో పెట్రోల్‌బంకులు, మాల్స్, గోల్డ్‌షాపులు, కిరాణాదుకాణాలు ఇలా అన్నింట్లోనూ లీగల్‌మెట్రాలజీ నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్యాకింగ్ మోసాలకు పాల్పడుతున్నారు. ఎమ్మార్పీ ధరలను ట్యాంపరింగ్ చేయడం, ప్యాకింగ్ పరిమాణాలు తగ్గిపోవటం, ఎమ్మార్పీలేకుండానే అధిక ధరలకు విక్రయించడం వంటివి విచ్చలవిడిగా జరిగిపోతున్నాయి. ఈనేపథ్యంలో దీన్ని అరికట్టాల్సిన తూనికలు కొలతలశాఖలోని కొందరు అధికారులు వాటిని క్యాష్ చేసుకుంటున్నరు. మీరు నిబంధనలు పాటించడం లేదంటూ కేసులుపెట్టకుండా వారివద్దనుంటే నెలనెల మామూళ్ల వసూలు చేస్తున్నారు. ముఖ్యంగా బరువు తూచేయంత్రాల తయారీ, మరమ్మత్తు, యంత్రాలు సరిచూసి అధికారుల ఆమోదంతో ధ్రువీకరించేందుకు తూనికలు,కొలతల శాఖ అనుమతులు ఇస్తుంది. అవి పొందిన లైసెన్స్‌దారులు ఆయా వ్యాపారులు త్రాసులను ఏటా మరమ్మత్తు చేసి తనిఖీ అధికారి నుంచి వ్యాపారికి సర్టిఫికేట్ ఇవ్వాలి. ఈక్రమంలో తనిఖీ అధికారి యంత్రాన్ని పరిశీలించి అంతా సక్రమంగా ఉంటే సీలు వేస్తారు. ఈప్రక్రియ పూర్తయిన తర్వాత అధికారుల తనిఖీల సమయంలో బరువు తక్కువగా చూపి వినియోగదారులను మోసం చేస్తున్నట్లు గుర్తిస్తే వ్యాపారితోపాటు సదరు యంత్రం తనిఖీ చేసి లైసెన్స్‌దారుల, తయారీదారులపై చర్యలు తీసుకోవాలి. కానీ ఇందుకు విరుద్ధంగా వ్యాపారులపై కేసులు నమోదు చేసి లైసెన్స్‌దారులను వదిలేస్తున్నారు. అలాగే ఎలక్ట్రానిక్ కాంటాలను అధికారులు తనిఖీ చేసిన తర్వాత సీలు వేసి ముద్ర వేయాల్సి ఉంది. అయితే క్షేత్రస్థాయిలో వ్యాపారులు ఉపయోగిస్తున్న యంత్రాలకు సీలులేకపోవడం గమనార్హం. కొందరు వ్యాపారులైతే నేరుగా తయారీదారుల వద్దకు వెళ్ళి బరువు ఎక్కువ చూపేలా యంత్రాల సాఫ్టవేర్ మార్పుచేయాలని కోరడం గమనార్హం. ఆహారపదర్థాల సంచులపై తయారీదారుడి పేరు, గడువు, బ్యాచ్‌నవంబర్ ,టోల్‌ఫ్రీనెంబర్ ,తయారీదారుని చిరునామా ,గరిష్ట చిల్లధర ముంద్రించాలని నిబంధనలు చెబుతున్నా..ఆచరణలో అమలు కావడం లేదు.

### వసూళ్ల పర్వం ఇలా ..

మరమ్మత్తులు, రెన్యూవల్ పేరుతో లైసెన్స్ దారులు జిల్లా స్థాయి అధికారులు అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వాస్తవానికి ఎలక్ట్రానిక్ కాంటాలను సంవత్సరానికి ఒకసారి రెన్యూవల్ చేసుకోవాలి. మ్యానువల్ కాంటాలను రెండు సంవత్సరాలకు ఒకసారి రెన్యూవల్ చేసుకోవవాలి. రెన్యూవల్ ఫీజు ఒక గ్రాము నుంచి 20కేజీలవరకు పదిరూపాయలు మాత్రమే, 30కేజీలనుంచి 50కేజీల వరకు 40 రూపాయాల ఫీజు ఉంటుంది. కానీ వీరు 2నుంచి 5వేలకవరకు వసూళ్ల చేస్తున్నారు. అలాగే పెట్రోల్ బంకు యజమానుల నుంచి జిల్లా స్థాయి అధికారులకు నెలనెల మామూళ్ల ముట్టుతున్నట్లు అరోపణలు ఉన్నాయి. పెట్రోల్ బంక్‌లో ఉన్న నాజిల్‌ను సంవత్సరానికి ఒకసారి రెన్యూవల్ చేయాలి. రెన్యూవల్ ఫీజు 1720 రూపాయలు ఉంటుంది. కానీ అధికారులు నాలుగింతలు అధికంగా వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. అలాగే ఇన్‌స్పెక్షన్ పేరుతో ఒక బంకు నుంచి 10లీటర్ల పెట్రోల్, డీజిల్ గానీ తీసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే వేబ్రిడ్జి కాంటాల రెన్యూవల్ చార్జీ 3000లు వరకు ఉంటుంది. కానీ అధికారులు 12,000లవరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో ప్రభుత్వానికి చెల్లించేది 3వేల రూపాయలు మాత్రమే మిగతాది నేరుగా వీరి జేబుల్లోకి వెళ్ళిపోతుంది.

### వీధివ్యాపారులను వదలట్లేదు ..

నగరంలోని పలు ప్రాంతల్లో తూనికలు,కొలతల అధికారులతోపాటు లైసెన్స్‌దారులు వీధి వ్యాపారులను కూడా వదలటం లేదు. తోపుడు బండిపై కూరగాయలు, పండ్లు అమ్ముకునేవారి నుంచి సైతం 500నుంచి 1000వరకు వసూలు చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. వీరికి బిల్లు కాగితం లాంటివి ఏమీ ఇవ్వరు. ఇన్‌స్పెక్టర్లు ఒక్కసారి బయటకు వచ్చారంటే 40వేలనుంచి లక్ష వరకు వసూళ్ల చేయకుండా ఇంటికి వెళ్లరని వినికిడి. ఏమీలేనిపక్షంలో ఆయా కిరాణషాపుల వద్దకు వెళ్ళి దాన్ని, దీన్ని చూసి దీనికి ఎంఆర్పీ రేట్ లేదు. దీనికి ఎక్స్పైరీ డేట్ అయిపోయింది. అంటూ ఏదో ఒకసాకుతో వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది.

### కార్యాలయంలో సార్లు ఉండరు...

నగరంలోని తూనికలు కొలతలశాఖ ప్రధాన కార్యాలయం ముషీరాబాద్ గాంధీనగర్‌లో ఉంది. అక్కడ హైదరాబాద్ జిల్లా అసిస్టెంట్ కంట్రోల్, సికింద్రాబాద్ పద్మారావునగర్‌లో రంగారెడ్డిజిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ కార్యాలయాలు ఉంటాయి. ఇక్కడికి ఫిర్యాదు చేద్దామని వెళ్తే ఏఒక్కరూ కనిపించదు. కార్యాలయం తాళం వేశో ..లేదా ఒక్క అంటేండర్ మాత్రమే కార్యాలయంలో దర్శనమిస్తుంటారు. ఎప్పుడు వెళ్ళినా ఇదే తంతు సార్ వాళ్లు ఎక్కడికి వెళ్ళారని అడిగితే ఏమో నాకు తెలియదు అంటారు.ఇలా అధికారులు రోజూ ఎక్కడికి వెళ్తనారు..ఏం చేస్తున్నారన్న సమాచారం కార్యాలయం సిబ్బదికి తెలియకుండా ఉంటుంది.

## ఎసిబికి చిక్కిన లీగల్‌మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ ఉమారాణి

**హైదరాబాద్, మార్చి 21,ప్రభాతవార్త:**

లంచం తీసుకుంటూ తూనికలు,కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ ఉమారాణి ,టెక్నికల్ అసిస్టెంట్ మల్లేశం ఏసిబికి పట్టుబడ్డారు. రంగారెడ్డి జిల్లా తూనికలు,కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ ఉమారాణి వ్యాలిడిటీ సర్టిఫికేట్ చేయడానికి రూ.10వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు గిరిధర్‌రావు ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. ఈమేరకు గురువవారం సికింద్రాబాద్ పద్మారావునగర్‌లోని లీగ్‌మెట్రాలజీ కార్యాలయంలో ఏసిడి డిఎస్సీ శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. వారి సూచనల మేరకు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గాపట్టుకుని కేసు నమోదు చేశారు.

# బండ్లగూడ కార్పొరేషన్‌లో నెగ్గిన అవిశ్వాసం

**- ఎమ్మెల్యేను ధిక్కరించి తమ పంతం నెగ్గించుకున్న కార్పోరేటర్లు**
**- అవిశ్వాసంకు డుమ్మా కొట్టిన మేయర్, ఆయన వర్గం**
**- ధర్మం గెలిచిందని ప్రకటించిన 16.మంది కార్పోరేటర్లు**
**- కలెక్టర్ ఆదేశాల మేరకు మేయర్ ఎంపిక ఉంటుంది : ఆర్డీఓ**





బండ్లగూడ కార్పోరేషన్ కార్యాలయం ముందు అవిశ్వాసం నెగ్గిన తరువాత విజయ సంకేతాలు చూపిస్తున్న 16.మంది కార్పోరేటర్ల దృశ్యం



16.మంది కార్పోరేటర్ల మద్దతుతో తదుపరి మేయర్ గా బాధ్యతలు తీసుకోబోయే అభ్యర్థి మద్దెల లతా ప్రేమ్‌గౌడ్

**నార్సింగి, మార్చి 21 ప్రభాతవార్త :**

ఎట్టకేలకు బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో 16.మంది కార్పోరేటర్లు మేయర్ మహేందర్‌గౌడ్‌పై పెట్టిన "అవిశ్వాసం" నెగ్గింది. 12.జనవరి 2024 నుంచి నేటి వరకు అనేక మలుపులు, బెదిరింపులు, బేరసారాలు, అడ్డంకులన్నింటిని ఛేదించుకొని నిర్వహించిన అవిశ్వాస పరీక్షలో కార్పోరేటర్లు తమ పంతంను నెగ్గించుకొన్నారు. ఈ అవిశ్వాసంను నెగ్గడం కోసం కార్పోరేటర్లు పార్టీలకు అతీతంగా ఏకమై, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాత్రికేయుల సమావేశం నిర్వహించి రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తామని, క్యాంపుకు వెళ్లిన కార్పోరేటర్లు అవినీతి పరులని బెదిరించినా, సీనియర్ నేతలతో రూ.కోటి ఇస్తామని బేరసారాలు నెరపినా 16.మంది కార్పోరేటర్లు ఒక్కటే మాటపై నిలబడి గురువారం జరిగిన అవిశ్వాసంలో నెగ్గి తమ సత్తా, ఐక్యత ఏ పాటిదో కార్పోరేషన్ ప్రజలకు చూపించారు. ఈ అవిశ్వాస పరీక్ష జరుగకుండా చేసి, మేయర్ పీఠంను కాపాడుకోవాలని మహేందర్‌గౌడ్ అనేక ఎత్తుగడలు వేశాడు. చివరకు పార్టీ మారి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి, అధికార కాంగ్రెస్ పార్టీలో చేరాడు. అయినా కార్పోరేటర్ల సంఖ్యాబలంను పెంచుకోలేక చతికిలపడి మేయర్ పీఠంను జార విడుచుకున్నాడు. తన సొంత బలంను పెంచుకోవాలే తప్పా, ఇతరుల బలంతో ప్రతీసారి నెగ్గుకు రావచ్చున్న, పరాన్న జీవిలా ఉంటే రాజకీయంలో ఫలితం ఇలాగే ఉంటుందని పలువురు రాజకీయ నాయకులు, విశ్లేషకులు పేర్కొంటున్నారు. నాలుగున్నరేళ్లు మేయర్ పదవిపై కూర్చొని కనీసం 7.మంది కార్పోరేటర్లను తన వెంట నిలుపుకోలేకపోవడం ఓ రకంగా మేయర్ అసమర్థతే. ఏ పని చేయాలన్నా సొంత నిర్ణయాలతో కాకుండా ఎమ్మెల్యే ఆదేశాల కోసం వేచి చూడడం వలన తన బలంను తగ్గించుకున్నట్లే కనిపించింది. దీన్ని ఆసరాగా చేసుకొనే తన సహచర కార్పోరేటర్లు 16.మంది ఏకమై రాజ్యాంగం కల్పించిన "అవిశ్వాస అస్త్రంను" సంధించారు. కాస్త ఆలస్యమైనా విజయం సాధించి తల ఎత్తుకొని నిలిచారు. మొత్తంమ్మీద బండ్లగూడ కార్పోరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్‌ను అవిశ్వాస అస్త్రంతో పీఠం పైనుంచి దించారు. గురువారం ఉదయం 10.గంటలకే 16.మంది కార్పోరేటర్లు క్యాంపు నుంచి ప్రత్యేక బస్సులో నేరుగా బండ్లగూడ కార్పోరేషన్ కార్యాలయంకు చేరుకున్నారు. 21.మందిలో 16.మంది కార్పోరేటర్లు అవిశ్వాస పరీక్ష కోసం వచ్చారు.

(మిగతా మూడు పేజీలో)

## గమ్మత్తుగా గంజాయి గ్యాంగ్ స్వైరవిహారం

### -లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో గంజాయి విక్రేత అరెస్ట్

**శేరిలింగంపల్లి, మార్చి 21ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో గంజాయి క్రయవిక్రయాలపై పోలీసులు ఒకవైపు ఉక్కుపాదం మోపుతున్నా..గంజాయి సరఫరా మరోవైపు యదేశ్ఛగా కొనసాగుతుంది. ఇతర రాష్ట్రాలకు చెందిన నిందితులు వివిధ మార్గాల ద్వారా మత్తు పదార్థాలను హైదరాబాద్ నగరానికి చేరుస్తూ తరచుగా పట్టుబడుతునే ఉన్నారు. ఇంతజరుగుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులలో మార్పు కనిపిచటంలేదు.ఇటీవల కాలం గంజాయి వంటటి మత్తు పదార్థాల రవాణా మరింత ఎక్కువైంది. నగరంలోని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని నిందితులు సొమ్ముచేసుకుంటున్నారు. తాజాగా హైదరాబాద్‌లో గంజాయి డెలివరీ ఇవ్వడానికి వచ్చిన ఒడిశాకు చెందిన ఓ నిందితున్ని నగర పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.

### వినియోగదారుని నుంచి సరఫరా దారుడిలా..

ఒడిశా నుంచి హైదరాబాద్ నగరానికి గంజాయి రవాణా చేస్తున్న రాహుల్ బైద్యా అనే నిందితుడిని ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్‌చేశారు. రైల్‌లో గంజాయిని తీసుకునివచ్చి లింగంపల్లి రైల్వేస్టేషన్‌నుంచి బయటకు వస్తున్న రాహుల్ ను మాటువేసి రెడ్‌హ్యాండెడ్‌గా పోలీసులు పట్టుకున్నారు. అతని నుంచి దాదాపు 10కిలోల గంజాయి,ఓ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాలోని మల్కాన్‌గిరికి చెందిన రాహుల్ గంజాయి,మత్తుపదార్థాలకు అలవాటు పడ్డాడని, పోలీసులు వెల్లడించారు. క్రమంగా వినియోగదారుడి నుంచి సరఫరా దారుడిగా రాహుల్ మారిపోయాడని పోలీసులు వివరించారు.

### నానక్‌రామ్‌గూడ అడ్డాగా..నీతూబాయి దందా..

ఒడిశాకు చెందిన జగన్నాథ్ బిస్వాస్ అనే వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్‌లోని విక్రమ్ అలియాస్ వివేక్ అనే వ్యక్తికి విక్రయిస్తున్నట్లు తమ విచారణలో తేలిందని పోలీసులు పేర్కొన్నారు. జగన్నాథ్ వద్ద కిలో రూ.5వేల రూపాయలకు కొంటున్న రాహుల్,హైదరాబాద్‌లో రూ.15 వేలకు విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇదే క్రమంలో బుధవారం రాత్రి హైదరాబాద్‌లో గంజాయి డెలివరీ చేయటానికి వచ్చిన రాహుల్ ను లింగంపల్లి రైల్వేస్టేషన్ నుంచి బయటకు వస్తున్న సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు అప్పటికే అక్కడ మాటు వేసిన రంగారెడ్డిజిల్లా ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు రాహుల్‌ను పట్టుకుని అరెస్ట్‌చేశారు. రాహుల్‌కు గంజాయి సరఫరా చేస్తున్న జగన్నాథ్,రాహుల్ నుంచి కొనుగోలు చేస్తున్న హైదరాబాద్‌కు చెందిన వివేక్‌లు పరారీలో ఉన్నట్లు పోలీసులు వివరించారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టినట్లు ఎక్సైజ్ పోలీసులు స్పష్టం చేశారు. కాగా నగరశివార్లలోని నానక్‌రామ్‌గూడ అడ్డాగా చేసుకుని నీతూబాయి అనే వ్యక్తి గంజాయిని సరఫరా చేస్తున్నట్లుగా తెలుస్తుంది. గత కొంతకాలంగా ఒడిశా రాష్ట్రం నుంచి హైదరాబాద్ నగరానికి కొందరు వ్యక్తుల ద్వారా నీతూబాయ్ ఈ చీకటి వ్యాపారం చేస్తున్నట్లుగా పోలీసులు గుర్తించారు. లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో గంజాయితో పట్టుబడిన రాహుల్‌బైద్యాను పట్టుకున్న పోలీసులు అతన్ని విచారించగా లోగుట్టుబయటపడినట్టు ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ అధికారులు చెబుతున్నారు. గుట్టు చప్పుడు కాకుండా గంజాయిని రాష్ట్రాలు దాటిస్తున్న ముఠాను అదుపులోకి తీసుకునేందుకు ప్రత్యేకంగా గాలింపు చర్యలుచేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## లక్ష్మీగణపతి ఆలయం పునర్‌నిర్మాణ కమిటీకి దరఖాస్తులు

**చిక్కడపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:** ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని పవిత్ర మైన శ్రీలక్ష్మీగణపతి దేవాలయం పునర్‌నిర్మాణ కమిటీ ఏర్పాటు కోసం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖకార్యదర్శి శైలజ రామయ్యర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు ముఖ్యకార్యదర్శి జారీ చేసిన ప్రతులను శుక్రవారం వివేక్‌నగర్ ఆలయంలో నోటీసు బోర్డులో అంటించారు. నోటిఫికేషన్ జారీ అయిన రోజు నుంచి 10రోజుల్లోగా ఆసక్తిగల భక్తులు, స్థానికులు సహాయ కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, బొగ్గులకుంట,హైదరాబాద్‌కు దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందని ఆలయం ఈవో లక్ష్మారెడ్డి వివరించారు. కాగా నోటిఫికేషన్ ప్రతులు ముషీరాబాద్ తహశీల్దార్ కార్యాలయం, జిహెచ్ఎంసి వార్డు కార్యాలయం నోటీసుబోర్డులపై అతికించినట్లు వివరించారు.

## ప్రభుత్వం తక్షణమే భూదాన్ యజ్ఞ బోర్డును ఏర్పాటు చేయాలి




సభలో మాట్లాడుతున్న ఆర్.శంకర్‌నాయక్

**హైదరాబాద్, మార్చి 21 ప్రభాతవార్త:** అన్యాక్రాంతమైన భూదాన భూములను రక్షించేందుకు, భూములను పేదలకు పంపిణి చేసేందుకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం భూదాన్ యజ్ఞ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ సర్వోదయ మండలి అధ్యక్షుడు ఆర్.శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. గురువారం సర్వోదయ మండలి కార్యాలయంలో జరిగిన రంగారెడ్డి జిల్లా మహాసభలలో ఆయన ప్రసంగించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా కోట్లాది రూపాయలు విలువైన భూదాన్ భూములు బడా భూకబ్జాదారులు, మైహోం రామేశ్వర్‌రావు, పల్ల రాజేశ్వర్‌రెడ్డి లాంటి భూబకాసురులు కోరల్లో చిక్కుకున్నాయని, భూదాన్ భూములను ప్రైవేటు భూములుగా చూపించి ధరణి పోర్టల్‌లో కూడా ఎక్కించారని ఆరోపించారు. రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా భూదాన్ భూములు ఉన్నాయని, ఆ భూములను ప్రభుత్వం తిరిగి స్వాదీనం చేసుకుని పేదలు పంపిణి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాసభలలో మండలి రాష్ట్ర నాయకులు గిరిప్రసాద్, యాదమ్మ, విజయ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించండి విలవైన ప్రాణాలను కాపాడుకోండి

**సైఫాబాద్, మార్చి 21 ప్రభాతవార్త:** ట్రాఫిక్ రూల్స్ పాటించడంతోనే ప్రాణాలు పదిలంగా ఉంటాయని నార్త్ జోన్ ట్రాఫిక్ ఎసిపి గాండ్ల శంకర్‌రాజు చెప్పారు. పాదాచారులు, వాహనందారులు ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల ప్రతి ఏడాది వేలాది మంది తమ ప్రాణాలను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నేహ్రు యువకేంద్ర సంఘటన్, ట్రాఫిక్ పోలీస్-రోడ్డు రవాణ శాఖలతో కలిసి నేషనల్ సర్వీస్ స్కిమ్ సంయుక్తంగా గురువారం నిజాం కళాశాలలో 'రోడ్డు భద్రతపై అవగాహన-ట్రాఫీక్ రూల్స్' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రాణం ఎంతో విలువైనదని, ఆ విలువను తెలుసుకుని ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ సుఖవంతమైన జీవితాన్ని గడపాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించి, చూపించారు. ఈ సదస్సుకు నిజాం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.భీమా అధ్యక్షత వహించగాన వైస్-ప్రిన్సిపల్ ఉపేందర్‌రెడ్డి, అబిడ్స్ ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ రవి, సి.హెచ్. వెంకటేశర్లు, మంజుల, సుదర్శన్, మహమ్మద్ ఆలీ పాల్గొన్నారు.

## వివిధ రంగాలకు చెందిన మహిళలను గౌరవించుకోవడం మంచి సంప్రదాయం

**చిక్కడపల్లి,మార్చి 21 ప్రభాతవార్త:** బాలాజీ ఇంటర్నేషనల్ ఆర్ట్స్ ఫౌండేషన్, గ్లోబల్ సర్వీసెస్ అధినేత, బహుగళ గాయకుడు టి.రామోజీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. ఈ సందర్భంగా 'మాణిక్యవీణా ముపలాలయంతీం మదాలసాం మంజులవాగ్విలాసామ్' పేరుతో తెలుగు-హిందీ సినీ సంగీత విభావరి జరిగింది. ముఖ్యఅతిథిలుగా హాజరై విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బూర్గుల మధుసూదన్, వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు విశిష్ట మహిళా పురస్కారాలను ప్రముఖ గాయనీ 'శివశంఖరి' గీతాంజలి, ప్రముఖ దంతవైద్యురాలు డాక్టర్ ఎం.షరీలారెడ్డి, ఎల్ఐజి అడ్మినిస్ట్రేటివ్ అధికారి సత్యశ్రీ అత్తిలి, రాగా ఎస్టేట్స్ అధినేత్రి, సంఘసేవకురాలు రాగమయి, వ్యాఖ్యాత్రి సుధామయి, లక్ష్మీగణపతి సంస్థ నిర్వాహకురాలు పద్మావతి, సౌభాగ్యలక్ష్మిలకు అందించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత దూరదర్శన్ అధికారిణి విజయదుర్గ, సౌజన్య రియల్ఎస్టేట్ ఎండి వి.మురళీధర్, సంఘసేవకురాలు పివిపి.అంజనీ కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామోజీ స్వర సారథ్యంలో గాయనీ గాయకులు బి.చక్రపాణి, ప్రదీప్‌చంద్ర, వెంకటరావు, ఆర్వి.సుబ్రహ్మణ్యం, బివిఎస్.రామకృష్ణ, నాగశివరామ్, జ్యోత్స్న, లక్ష్మీగోపాల్, గోవిందలక్ష్మి, అనూరాధ, నాగమణి, సరస్వతి తదదితరులు అద్భుతంగా గానం చేశారు.

## పురోహితులకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



పురోహితులకు ఆర్థిక సహాయం అందిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**హైదరాబాద్ మార్చి 21 ప్రభాతవార్త:** అంబర్‌పేట శాసనసభసభ్యుడు కాలేరు వెంకటేశ్ తన సొంత నిధులతో ఈ ప్రాంతానికి చెందిన పురోహితులకు ఒక్కొక్కరికి రూ. 5వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. గత కొన్ని సంవత్సరాలనుంచి కాలేరు వెంకటేశ్ నియోజకవర్గానికి చెందిన పురోహితులకు అందించి చేయూతను అందించారు. ఈ సందర్భంగా దాదాపు 11 మందికి ఈ విధంగా ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం బ్రాహ్మణులంతా ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనం చేశారు.

### చోరీకి గురైన సెల్‌ఫోన్‌లు బాధితులకు అందించిన చిక్కడపల్లి సిఐ



బాధితులకు సెల్‌ఫోన్‌లను అందిస్తున్న చిక్కడపల్లి సిఐ సీతయ్య

**చిక్కడపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:** చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో చోరీ గురైన వారికి చెందిన సెల్‌ఫోన్‌లను స్థానిక ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య గురువారం అందించారు. స్థానిక పోలీసుస్టేషన్ పరిధిలో చోరీకి గురైన సెల్‌ఫోన్‌లను ట్రేస్ చేసి పోగొట్టుకున్న వారికి అందించడంతో బాధితులు సంతోషం వ్యక్తం చేస్తూ సిఐకి ధన్యవాదాలు తెలిపాలు. ఈ సెల్‌ఫోన్‌లను ట్రేస్ చేయడంతో ఎంతో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని ఈ సందర్భంగా సిఐతో పాటు బాధితులు అభినందనలు తెలిపారు.

# ఆ పాత్రలు దక్కడం భగవంతుడు ఇచ్చిన వరం

## -ప్రముఖ సినీనటులు సుమన్



ప్రసంగిస్తున్న సుప్రసిద్ధ సినీనటులు సుమన్, చిత్రంలో గాయకుడు శరత్‌చంద్ర, హరి ఇప్పనపల్లి తదితరులు

**చిక్కడపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:** చలనచిత్రరంగంలో తెలుగు ప్రజలకు ఆరాధ్యదేవుళ్లైన శ్రీవేంకటేశ్వరస్వామి, సత్యనారాయణస్వామి, రాములవారు వంట మూడు దేవుళ్ల పాత్రలను నిర్వహించే అవకాశం తనకు దక్కడం పూర్వజన్మ సుకృతంగా తాను భావిస్తున్నానని ప్రముఖ సినీనటులు సుమన్ అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలుగు భాషకు వరం-ఘంటసాల స్వరం పేరుతో ఏర్పాటైన ఘంటసాల ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో స్వరసమ్రాట్ డాక్టర్ టి.శరత్‌చంద్ర సంగీత సారథ్యంలో 'ఘంటసాల గంధర్వ గానామృతం' కార్యక్రమం అకాడమి అధ్యక్షుడు పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఐడల్‌గంధర్వ.ఓఆర్‌జి, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఐడల్‌గంధర్వ.కామ్ వెబ్‌సైట్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుమన్, ప్రముఖ సినీనటులు శివారెడ్డి లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. సుప్రీం కోర్టు న్యాయవాది డాక్టర్ జివిఎన్ఆర్ఎస్ఎస్ఎస్.వరప్రసాద్, క్యాట్స్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు కొండపు సుధారాణి, గూడూరు శ్రీనివాస్, ది సిఎల్‌సి గ్రూప్(అమెరికా) ఛైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి, వరంగల్ లా కళాశాల ఛైర్మన్ విద్యాసాగర్, ఐడల్ గంధర్వ అధ్యక్షుడు దాము గేదెల, పురుషోత్తమ్ గౌడ్, పి.జగదీశ్వర్, కె.రంగనాథ్, ప్రముఖ సాహితీవేత్త, పూర్వ మైన్స్ డైరెక్టర్ డాక్టర్ వి.డి.రాజగోపాల్, సినీ నటులు మెక్క రామకృష్ణ, విజయచౌదరీ, షఫీ, ఎస్.కుమనన్, ఎస్.కుమార్, షాని సల్మాన్, కె.వెంకటరామం, దుర్గాప్రసాద్ నిమ్మాడి, సినీ రచయిత కెవి.రాజు, సంగీత దర్శకులు విజయ కురకుల తదితరులు పాల్గొనగా ఐడల్ గంధర్వ సీఈవో శివరమ్య ధరణిప్రగడం కార్యక్రమాన్ని నిర్వహించారు. 45 సంవత్సరాల చలనచిత్రరంగంలో టారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ టి.శరత్‌చంద్ర సంగీత సారథ్యంలో గాయనీ గాయకులు సింగింగ్ స్టార్ విజయలక్ష్మి, డాక్టర్ వై.వి.రమణ, గాయత్రి తామాడ, నారాయణ, తరుణి, వెంకట్ తదితరులు అద్భుతంగా తమ గానంతో అందరి నుంచి ఉర్రూతలూగించారు. కార్యక్రమం పర్యవేక్షకులుగా పి.శ్రీదేవి వ్యవహరించారు.

## శ్రీ కోదండరామచంద్రస్వామి ఆలయంలో వసంత నవరాత్రోత్సవాలు

**చిక్కడపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:** ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీగణపతి దేవాలయం వేంచేసి ఉన్న శ్రీ కోదండరామచంద్రస్వామి ఆలయంలో వసంత నవరాత్రోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించబోతున్నట్లు ఆలయం ఈవో లక్ష్మారెడ్డి వివరించారు. ఏప్రిల్ 9వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ఈ నవరాత్రోత్సవాలను ఆలయం ఆవరణలో అంగరంగవైభవంగా, పాంచారాత్రాగమ శాస్త్రప్రకారం నిర్వహించడం జరుగుతుందని, ఏప్రిల్ 9న ఉగాధి పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని నాటి నఉంచి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయని, ప్రతి రోజు ఉదయం రామచంద్రస్వామివారికి పంచామృత అభిషేకం, అలంకరణ, అర్చనలు, స్వామివారికి మూలమంత్ర హవనము ఉంటుందని, 17న ఉదయం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహిస్తామని, 18న సీతారామచంద్రస్వామి వారికి పట్టాభిషేక మహోత్సవం ఉంటుందని, ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## సిఏఏకు వ్యతిరేకంగా ధర్నా



ధర్నా ప్రసంగిస్తున్న సయ్యద్ అజీజ్‌పాషా

**సైఫాబాద్, మార్చి 21 ప్రభాతవార్త:** సిఎఎ నియమాలు, రాబోయే ఎఆర్‌సికి వ్యతిరేకంగా గురువారం ఆనేక మంది ఆల్ ఇండియా తంజీమ్ ఇన్సాఫ్, పలు సంస్థల కార్యకర్తలు ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ అధ్యక్షుడు, సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా మాట్లాడుతూ ఎన్నికల ప్రకటనకు ముందే ప్రధాని మోదీ ప్రభుత్వం సిఎఎ కోసం నిబంధనలు ప్రకటించడం దారుణమన్నారు. దేశంలోని ప్రజాస్వామ్య శక్తులే కాకుండా యుఎస్ఎ నుంచి విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయని ఆరోపించారు. సిఎఎ వల్ల ప్రతి రోజు 350 మంది భారతీయులు పౌరసత్వాన్ని వదులకోవల్సి వస్తున్నదన్నారు. దేశంలో సిఎఎను విధించేందుకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్యాన్ని అడుకోవాలని ఆయన ప్రజాస్వామ్యవాదులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉజ్మాషకీర్, ఎం.డి.ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటా : డాక్టర్ సరోజ



కార్యక్రమంలో పాలొనగన్న న్యూట్రిషియన్ విభాగం ప్రతినిధులు

**చిక్కడపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:** నిజజీవితంలో పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడుపుతారని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ జి.సరోజ అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాలలో న్యూట్రీషన్ విభాగం ఆధ్వర్యంలో పోషక ఆహారాల వాటి విలువల గురించి న్యూట్రీషనిస్టులు విద్యార్థులకు వివరించారు. న్యూట్రీషియన్ విభాగం విద్యార్థులకు స్టాల్స్ ఏర్పాటు ఎగ్ స్వాంవాజ్, రాగి మాల్ట్, లెమన్ జ్యూస్‌ను అందుబాటులోకి తెచ్చారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ రమణకుమార్, ప్రిన్సిపాల్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి న్యూట్రీషియన్ ఫుడ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. న్యూట్రీషియన్ విభాగం అధ్యాపకులు బి.అనూష స్టైల్ అవేక్షణ బాధ్యతను తీసుకుని కళాశాల విద్యార్థుల కోసం ప్రతివారం బలవంతమైన ఫుడ్‌ను అందు బాటులోకి తీసుకుని వస్తామన్నారు.కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమకాలీన అంశాలపై విద్యార్థులు పట్టు సాధించాలి



డాక్టర్ మల్లికాను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:** సమకాలీన అంశాలపై విద్యార్థులు పట్టు సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ విద్యావేత్త డాక్టర్ మల్లికా అభిప్రాయపడ్డారు. మారుతున్న సామాజిక శాస్త్రాలకు అనుకూలంగా మార్పును కొనసాగించాలన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంల 'ప్రజాపాలనపై ప్రపంచ ప్రభావం' అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సదస్సును ఉద్దేశించి డాక్టర్ మల్లికా మాట్లాడుతూ పోటీపరీక్షలకు కష్టపడి చదివి ఉద్యోగాలు పొందాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు క్రమం తప్పకుండా పరిపాలన విభాగంలో అనుక్రమ విధానాన్ని అనుసరించాల్సిన వ్యూహాలు, మెళకువలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సోషల్ సైన్స్ విద్యార్థులు తమ రంగాల్లో ముందుకు కష్టపడి, ఇష్టపడి చదువుతున్నారన్నారు. ఈ సదస్సును నిర్వహించడంలో అధ్యాపకులఉ ఎం.శ్రీనివాస్ కృషిని అభినందించారు. కార్యక్రమంలో సోషల్‌సైన్స్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ. 4లక్షల నగదు, బంగారు చోరీ..

**కొంపల్లి, మార్చి 21, ప్రభాతవార్త :** ఇంటితాలం పగలగొట్టి రూ.4లక్షల నగదు, 18తులాల బంగారు ఆభరణాలు చోరీ జరిగిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లమ్మబండ జన్మభూమి కాలనీకి చెందిన మక్సుద్ కుటుంబంతో సహా ఈ నెల 17న ఉప్పల్‌లో బంధువుల వివాహానికి వెళ్లారు. తిరిగి బుధవారం రాత్రి 9:30గంటలకు వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్ళి చూడగా బీరువాలో ఉన్న రూ.4లక్షల నగదు, 18తులాల బంగారు ఆభరణాలు చోరీ అయ్యాయి. ఈ మేరకు బాధితుడు జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు శుభాకాంక్షల వెల్లువ



రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు.

**నార్సింగి, మార్చి 21 ప్రభాతవార్త :** రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు శుభాకాంక్షల వెల్లువ కొనసాగుతుంది. గత నాలుగు రోజుల నుంచి రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బ ండ్లగూడ జాగీర్ కార్పోరేషన్, నార్సింగి, మణికొండ, శంషాబాద్ మున్సిపాలిటీలు, రాజేంద్రనగర్ సర్కిల్, శంషాబాద్ మండలాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఇంటికి వచ్చి షాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. గురువారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కాబోయే మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పోరేటర్లు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణలో దశాబ్ద కాలం తరువాత పేదల పక్షపాతి అయిన కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిందని తెలిపారు. మళ్లీ ఇందిరమ్మ రాజ్యంలో వలే పేదలకు న్యాయం చేసి తీరుతామన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో 14.స్థానాల్లో విజయం సాధించి పార్టీ అధినేత్రి సోనియాగాంధీకి బహుమతిగా ఇవ్వాల్సిన గురుతర బాధ్యత మనపై ఉందని, దాన్ని సాధించేందుకు ప్రతీ కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త ఇప్పటి నుంచే అన్ని పనులు పక్కన పెట్టి హస్తం గుర్తుపై ఓట్లు వేయించేందుకు కష్టపడాలని సూచించారు. మన పార్టీ అధికారంలో ఉంటేనే మనకు ప్రత్యేక గుర్తింపు వస్తుందని, మన పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. తనకు పదవి ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి,పార్టీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, తనకు శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలుపుతున్నానని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు.

## కిరణ్ మృతికి ప్రగాఢ సంతాపం

**సైఫాబాద్, మార్చి 21 ప్రభాతవార్త:** ఆటో యూనియన్ (సిఐటియు) నాయకుడు వి.కిరణ్ అకాల మరణం పట్ల తెలంగాణ కెకెసి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం గత మూడు దశాబ్ధాలుగా కిరణ్ ఏనలేని సేవలు అందించారని కెకెసి ఛైర్మన్ సమీర్ కౌశల్, ప్రధాన కార్యదర్శి పింగలి సంపత్‌రెడ్డి, ఆటో విభాగం ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్ కొనియాడారు. కుటుంబ సభ్యులకు వారు సానుభూతి తెలియజేశారు.

# త్రిముఖ పోరులో బిఆర్ఎస్‌దే విజయం : ఎమ్మెల్యే వివేకానంద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

**దుండిగల్, మార్చి 21 ప్రభాతవార్త :** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని బిఆర్ఎస్ భారీ మేజార్టీతో గెలుచుకుంటుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. గురువారం గండిమైసమ్మలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నేతల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఎంపి అభ్యర్థి లక్ష్మారెడ్డిని పార్టీ శ్రేణులకు పరిచయం చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ స్వార్థం కోసం పనిచేసేవి జాతీయ పార్టీలు అయితే ప్రజా సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేసే పార్టీ బిఆర్ఎస్ అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు అధికారం కట్టబెట్టిన రికార్డుస్థాయి విజయం కుత్బుల్లాపూర్ పేరిట ఉందని తెలిపారు. పార్టీ శ్రేణులు ఎవరు ఎటువంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి బిఆర్ఎస్ అభ్యర్థికి అఖండ విజయాన్ని అందజేద్దామన్నారు. ఎంపి అభ్యర్థి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత 20 ఏళ్ళు ప్రజాసేవలో ఉన్నానని, బస్తీలు, కాలనీల్లో మధుర ట్రస్ట్ పేరుతో అనేక సేవాకార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో బిఆర్ఎస్ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అన్ని రాజకీయ పార్టీలు దివ్యాంగుల సమస్యలను మేనిఫెస్టోలలో పొందుపరచాలి

## -డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్




ప్రసంగిస్తున్న డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్

**చిక్కడపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలు దివ్యాంగుల సమస్యలపై తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్, జాతీయ కోకన్వీనర్లు వి.భారతి, కె.వెంకటేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం బాగ్‌లింగంపల్లి సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఒకే విధంగా అర్హులైన దివ్యాంగులకు నెలకు రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని, చట్టసభల్లో 4శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని, అన్ని రాష్ట్రాలలో ఎంపి లాడ్స్ కింద రూ.25కోట్లు కేటాయించి కేవలం దివ్యాంగుల సంక్షేమానికే ఖర్చు చేయాలని, అదే విధంగా దివ్యాంగుల పరిరక్షణ చట్టం (ఆర్‌పిడబ్ల్యుడి) 2016 చట్టంను అన్ని రాష్ట్రాల్లో పటిష్టంగా అమలు చేయాలని తదితర దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించిన అన్ని సమస్యలను ఆయా రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచాలని పేర్కొన్నారు. ఏ పార్టీ అయితే దివ్యాంగుల సమస్యలను స్పందించి మేనిఫెస్టోలో పొందుపరిచి ముందుకు వస్తారో ఆ పార్టీలకే తమ మద్దతు ఉంటుందని వివరించారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు ప్రేమ్‌కుమార్, కరీంమున్నిషా తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం..

**జీడిమెట్ల, మార్చి 21, ప్రభాతవార్త :** ఇంటి నుండి బయటికి వెళ్ళిన ఓ వివాహిత అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం కర్రి అశోక్ కుమార్ ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చారు. ఎన్‌మాక్స్ కంప్యూటర్‌లో వెల్డర్‌గా పనిచేస్తున్నాడు. ఫిబ్రవరి నెల 20న తల్లిదండ్రులతో పాటు తన భార్య జ్యోత్స్నను తీసుకువచ్చి సూరారం కాలనీ, సుభాష్ చంద్రబోష్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. కాగా ఈ నెల 18న అశోక్ కుమార్ డ్యూటీ నుండి వచ్చే సమయానికి తన భార్య ఇంటోలేదని పోలీసులను ఆశ్రయించారు.ఇటీవల కాలంలో జ్యోత్స్న నెంబర్‌కు ఒక అబ్బాయి నుండి కొన్ని అనుమాస్పద కాల్స్ రావడం గమనించడం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## యువతి అదృశ్యం

**జీడిమెట్ల, మార్చి 21, ప్రభాతవార్త :** బంధువుల ఇంటికి వెళ్ళి వస్తానని చెప్పి ఓ యువతి అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కుత్బుల్లాపూర్, సూరారం కాలనీలో మనోజ్ కచ్వా తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. కాగ బుధవారం సాయంత్రం 4:30 గంటల సమయంలో తన చిన్న కూతురు నైన్సీ (16) అదే గల్లీలో ఉండే బంధువుల ఇంటికి వెళ్ళింది. రాత్రి 8గంటలు అయినా రాకపోవడంతో బంధువులకు ఫోన్ చేయగా తన అసలు తమ ఇంటికి రాలేదని బంధువుల తెలిపారు. తన కూతురు ఆచూకి కోసం చుట్టు ప్రక్కల వారిని, తెలిసిన వారిని, ఇతర కుటుంబ సభ్యులను అడిగినా ఆచూకి లభించలేదు. అయితే రాజస్థాన్ రామ్ పోల్ ప్రాంతానికి చెందిన ఒక అబ్బాయి బన్సీలాల్ మా అమ్మాయిని ప్రేమిస్తున్నానని గొడవచేయగా, ఆ అబ్బాయిపై నగోర్ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టామని తెలిపారు. కాగ బుధవారం ఆ అబ్బాయి సూరారం వచ్చి మా అమ్మాయిని తీసుకుపోయాడనే అనుమానంగా ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు సూరారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యం

**ముషీరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి కనిపించకుండా పోయిన ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దోమలగూడలో నివసించే కే.వెంకటేశం (55) వృత్తి రిత్యా మేస్త్రీ పని చేసేవాడు. ఇటీవల వెంకటేశం కాలికి గాయం అవటంతో ఇంటివద్దనే ఉంటున్నాడు. ఈనెల 19 వ తేదీ ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిన వెంకటేశం తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు వెంకటేశం ఆచూకీ కోసం తెలిసిన ప్రదేశాలలో వెతికినప్పటికీ ఫలితం లేకపోవటంతో గురువారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంకటేశం కుమారుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు.

### మొబైల్ టెక్నీషియన్ హత్య కేసులో తల్లి కొడుకులు అరెస్ట్

**చార్మినార్,మార్చి 21 ప్రభాతవార్త :** మొబైల్ టెక్నీషియన్ హత్య కేసులో మీర్‌చౌక్ పోలీసులు గురువారం తల్లి,కొడుకులను అరెస్ట్ చేశారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.ఫిర్జాదిగూడకు చెందిన షేక్ వాజిద్ అలియాస్ వాజిద్ (25)మొబైల్ టెక్నీషియన్.వాజిద్‌కు కొంత కాలం క్రితం పాతబస్తీ అలీజాకోట్ల ప్రాంతానికి చెందిన షేక్ నిశార్ అహ్మద్ (27తో పరిచయం ఏర్పడింది.తరుచుగా నిశార్ఇంటికి వాజిద్ వస్తుండేవాడు.ఈ క్రమంలోనే వాజిద్ నిశార్ అహ్మద్ తల్లితో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడు.అప్పుగా తీసుకున్న నాలుగు లక్షల రూపాయలను తిరిగి వాజిద్ చెల్లించలేదు.ఈ విషయంతో వాజిద్,నిశార్‌ల మధ్య వివాదం చోటు చేసుకుంది.ఈ నెల 18వ తేదీ సోమవారం ఉదయం వాజిద్ పాతబస్తీ అలీజాకోట్లలోని నిషార్ అహ్మద్ ఇంటికి వచ్చాడు.వారి మధ్య గొడవ జరిగింది.నిశార్ అహ్మద్‌తో పాటు తల్లి అఫ్జరాబేగం (45)లు కలిసి వాజిద్‌ను హత్య చేశారు.కాగా మీర్‌చౌక్ పోలీసులు గురువారం నిషార్ అహ్మద్, అఫ్సరాబేగంలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ విలేకర్ల సమావేశంలో అడిషనల్ డిసిపి షేక్ జహంగీర్, మీర్‌చౌక్ ఎసిపి వెంకటేశ్వరరావు,మీర్‌చౌక్ సిఐ రవీందర్‌తో పాటు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల తర్వాత జర్నలిస్టుల ఇండ్లపై కార్యాచరణ

### - మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



డిజెహెచ్ఎస్ వెబ్‌సైట్ ఆవిష్కరిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 21,ప్రభాతవార్త:** హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు తప్పకుండా ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం నిబద్ధతతో ఉందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత ఇందుకు సంబంధించిన కార్యాచరణను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. గురువారం బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస సముదాయంలోని మంత్రి ఇంట్లో డెక్కన్ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు కలిశారు. ఈసందర్భంగా మంత్రి డిజెహెచ్ఎస్ వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఇప్పటివరకు జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ,అతిత్వరలో అందరికీ న్యాయం చేసేవిధంగా చర్యలు చేపడతామన్నారు. ఈసందర్భంగా డిజెహెచ్ఎస్ అధ్యక్షులు బొల్లోజు రవి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన పదేళ్ల కాలంలో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు అంశం ఒక కలగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమకు సొంతింటి కళను నెరవేరుస్తుందని భావిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు మరిపాల శ్రీనివాస్, కోశాధికారి చిలుకూరు అయ్యప్ప, డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలోని వేలాది మంది జర్నలిస్టుల సంక్షేమానికి కృషి : శ్రీనివాస్‌రెడ్డి



కె.శ్రీనివాస్‌రెడ్డి, విరాహత్‌ఆలీని సత్కరించిన జర్నలిస్టులు

**సైఫాబాద్, మార్చి 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వేలాది మంది జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సంక్షేమంపై పూర్తిగా సానుకూలంగా ఉందని ఇది ఒక మంచి శుభపరిణామమన్నారు. బషీర్‌బాగ్ జర్నలిస్టుల మిత్ర బృందం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీకి నూతనంగా నియమితులైన ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్‌ఆలీకి గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు, ఇళ్ళ స్థలాల సమస్యతోపాటు ఇతర సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరికి భావ ప్రకటన స్వేచ్ఛా ఉందని, జర్నలిస్టులకు ఇది వర్తిసు ందని, విధి నిర్వహణలో భావ ప్రకటన స్వేచ్ఛాతో ఇతరులకు భంగం కలిగించకుండా బాధ్యతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. విరాహత్‌ఆలీ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కారిసుందన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు శంకర్ ప్రసంగించగా, సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేశపాక స్వామి అధ్యక్షత వహించగా, ఉపాధ్యక్షుడు పుండరీచారి, సీనియర్ పాత్రికేయులు సాగర్, దేవేందర్, వెంకటేష్, గణేష్, సుభాష్‌కృష్ణ, రాంబాబు, శ్రీనివాస్, మల్లేష్, ఉపేందర్, భూషణ్, దయాకర్, శంకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలి : కొంతం దీపిక



మోండా డివిజన్ బిజెపి కార్యకర్తల సమావేశంలో కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

**కంటోన్మెంట్,మార్చి 21 ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంట్, కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. బుధవారం రాత్రి సికింద్రాబాద్ అమృతవాని హాల్‌లో ఏర్పాటు చేసిన బిజెపి కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్రంలో ప్రధాన మంత్రి దేశాభివృద్ధి కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ పార్టీని బలోపేతం చేయడంతో పాటు బిజెపి అభ్యర్థుల గెలుపుకు శాయశక్తుల కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శంకర్, సత్య నారాయణ, మోహన్ సింగ్, ఠాకూర్,రామక్రిష్ణ, చిన్న వీరయ్య, సుభాష్, మహిళా నాయకురాలు మాలతి, మాధురి, యువ మోర్చా నాయకులు శివాజీ, హరిచరణ్,శివా తదితరులు పాల్గొన్నారు.

## బోజగుట్ట వివేకానందనగర్‌లో నెలకొంటున్న తాగునీటి సమస్యలను పరిష్కరించండి



జలమండలి మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తున్న బోజగుట్ట వాసులు

**మెహిదీపట్నం, మార్చి 21, ప్రభాతవార్త :** బోజగుట్ట వివేకానందనగర్‌లో తాగునీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బోజగుట్ట వీకర్ సెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జలమండలి మేనేజర్ మహేందర్ నాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బోజగుట్ట అధ్యక్షులు కట్టెల శంకర్ మాట్లాడుతూ..బోజగుట్ట వివేకానంద నగర్‌లో నిత్యం కలుషిత జలాలు, డ్రైనేజీ సమస్యలతో సతమతమవుతున్నారని, జలమండలి కింది స్థాయి అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మురుగునీరు రోడ్లపై పారుతుండడంతో రోడ్లన్ని అధ్వానంగా మారాయని, దుర్గంధ వాసన వెలువడుతుందన్నారు. వివేకానంద నగర్‌లో పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరజ్ కమ్లే, బండ్ల హరిక్రిష్ణ బస్తీ పెద్దలు ఎం.నర్సింహ్మా, భిక్షపతి, స్వామి, ఎం.మూర్తి, బి.రాజు, భీమ్‌రెడ్డి, వెంకటేష్‌లు ఉన్నారు.

## ఐఎన్‌సిఓఐఎస్ పరిసర ప్రాంతాలను పరిశీలించిన డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్



అధికారులతో కలిసి డ్రైనేజీ వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను పరిశీలిస్తున్న శ్రీనివాస్ కుమార్

**కొంపల్లి, మార్చి 21, ప్రభాతవార్త** ఐఎన్‌సిఓఐఎస్ పరిసర ప్రాంతాలో డ్రైనేజీ నీరు చేరడం వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను గురువారం ఐఎన్‌సిఓఐఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్ వాటర్ వర్క్స్ జీఎం శ్రీధర్‌రెడ్డి, డా.ఎస్ మల్లారెడ్డి ఆర్ఐ రజనికాంత్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎల్ఇఏపిలోని మురికి నీరు, ఖైసర్ నగర్‌లోని డ్రైనేజీ ఐఎన్‌సిఓఐఎస్‌లోనికి రావడం వల్ల జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రఖ్యాతీగాంచిన ఈ సంస్థ పరిసరాలు వాసన, దుర్గంధంతో ప్రొఫెసర్లు, స్టాఫ్, విద్యార్థులు, పరిశోధకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కబ్జాదారులు సహజంగా నీరు వెళ్ళే నాలాను మూసివేశారన్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు సమన్వయంతో వ్యవహరించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బి, జిహెచ్ఎంసి, పిసిబి అధికారులు పాల్గొన్నారు.

## శ్రీదండు మారెమ్మ హుండీ ఆదాయం రూ2.34.371



బాలంరాయి దండు మారెమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అధికారులు.

**బేగంపేట మార్చి 21,ప్రభాతవార్త** రసూల్ పురా శ్రీదండు మారెమ్మ దేవాలయంలో గురువారం ఉదయం భక్తులు,అధికారుల సమక్షంలో హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ తహశీల్దార్ పాండు నాయక్,దేవాదాయశాఖ పర్యవేక్షకులు పి.ఆండాలు,దేవాలయ ఈ ఓ కె.రవికాంత్ లు పాల్గొని హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.12నెలలకు గాను రూ 2,34,371లు వచ్చింది.ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు జీ.వీ.శ్రీనివాస్,హీరాలాల్,దర్గ రవికుమార్, జి.లలిత,దయరాజ్,సత్యనారాయణ,భక్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన హాజీటోచర్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు హాజీ టోచర్

**బేగంపేట మార్చి 21,ప్రభాతవార్త** కూకట్‌పల్లి నియోజకవర్గం బేగంపేట డివిజన్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు హాజీటోచర్ గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కలిసి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మల్కాజ్ గిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరైనా అందరూ సమిష్టిగా పనిచేసి భారీ విజయం అందించినట్లు కోరారని తెలియజేసారు.ఈ సందర్భంగా హాజీ టోచర్ మాట్లాడుతూ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజవర్గం నుంచి అభ్యర్థి ఎవరైనా తామంతా కష్టపడి పనిచేసి భారీ విజయం అందించేందుకు కృషిచేస్తామన్నారు.

# విజయవంతంగా ముగిసిన మున్నూరుకాపు కృతజ్ఞత సభ

**-కొండా దేవయ్య పటేల్‌కు మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించాలి**

**-హాజరైన ఖైరతాబాద్,వేములవాడ ఎమ్మెల్యే దానంనాగేందర్, ఆది శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు**



తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘాల రాష్ట్ర సభ నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘాల ఆధ్వర్యంలో గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మున్నూరుకాపు కార్పొరేషన్ ప్రకటించిన సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డికి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞత సభ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్‌గా కొండా దేవయ్య పటేల్‌ను చైర్మన్‌గా నియమించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, సంగీత నాటక అకాడమి చైర్మన్ అలేఖ్య పుంజాల వినయకుమార్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, తెలంగాణ కాంగ్రెస్ అధికారప్రతినిధి డాక్టర్ కొనగల మహేష్, తెలంగాణ ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్, సీనియర్ కాంగ్రెస్ నేతలు రత్నాకర్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రప్రభుత్వం మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పేద మున్నూరుకాపులకు లబ్ధిచేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత రెండు దశాబ్దాలుగా ఈ వర్గాల సమస్యలపై కృషి చేస్తున్న కొండా దేవయ్యపటేల్‌కు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని తీర్మాణించింది. సమావేశంలో మున్నూరుకాపు దెవలప్‌మెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల రవిపటేల్, తెలంగాణ మున్నూరుకాపు యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్‌పటేల్, కన్వీనర్ చింతపండు మహేందర్, గ్రేటర్ అధ్యక్షుడు ఆర్వీ.మహేందర్ పటేల్, సంఘం ప్రముఖులు బూరుగుబావి హనుమంతరావు, ఓబీసీ చైర్మన్ తూము వినయ్, రాష్ట్ర కార్యదర్శి ముత్యాల రాజశేఖర్, గ్రేటర్ యూత్ అధ్యక్షుడు దేశెట్టి శివ, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు ఆకుల బాలకృష్ణ, మామిడి అశోక్ రాయుడు పటేల్, యాదా క్రాంతి వల్లాల ప్రసాదరావు, తేళ్ళ హరికృష్ణ, బాపట్ల మురళీ, కొట్టే మహేష్ తదితర జిల్లా అధ్యక్షులు, ముఖ్యులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాదిగలకే టికెట్లు కేటాయించాలి : మంద క్రిష్ణ మాదిగ



కంటోన్మెంట్ మాదిగల ఆత్మ గౌరవ రౌండ్ టేబుల్ సమావేశ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మంద క్రిష్ణ మాదిగ తదితరులు

**కంటోన్మెంట్,మార్చి 21 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎస్సీ రిజర్వుడ్ ఉప ఎన్నికల్లో అత్యధిక జనాభా కలిగి ఉన్న మాదిగలకే ప్రధాన పార్టీలు టికెట్లు కెటాయించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రిష్ణ మాదిగ విజ్ఞప్తి చేశారు. గురువారం కంటోన్మెంట్ బాలంరాయి క్లాసిక్ గార్డెన్‌లో తలపెట్టనున్న మాదిగల ఆత్మగౌరవ రౌండ్ టేబుల్ సమావేశంలో మాది ఉప కులాలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంద క్రిష్ణ మాదిగ మాట్లాడుతూ కంటోన్మెంట్‌లో మాదిగల జనాభా అత్యధికంగా ఉన్నప్పటికి మాలకులస్థులే ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారన్నారు. అత్యది క జనాభా కలిగిన మాదిగ జాతిని దృష్టిలో ఉంచుకొని కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, బిఎస్‌పి వంటి ప్రధాన పార్టీ లు మాదిగలకే టికెట్లు కెటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ ఎన్నికల్లో ఆయా పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా మాదిగల ఆత్మగౌరవ రౌడ్‌టెంబుల్ సమావేశం కోసం విడుదల చేసిన బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీ కిషన్ మాదిగ, ఎన్.విజయరావ్ మాదిగ, నాయకులు, నరేందర్ బాబు మాదిగ, అజిత్ కళ్యా ణ్ వాల్మీకి, రొట్టెల సునీల్ మాదిగ పాల్గొన్నారు.

# బండ్లగూడ కార్పొరేషన్‌లో నెగ్గిన అవిశ్వాసం

**(మొదటి పేజీ తరువాయి)**

కోరం కన్నా సభ్యుల సంఖ్య అధికంగా ఉండడంతో రాజేంద్ర నగర్ ఆర్డీఓ వెంకట్‌రెడ్డి, బండ్లగూడ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్రలు ఇతర సభ్యుల రాకకోసం గంటన్నర పాటు వేచి చూశారు. మేయర్ మహేందర్‌గౌడ్, ఆయన వర్గ కార్పోరేటర్లు శ్రీలత, పద్మావతి యాదవ్, సాగర్‌గౌడ్, పద్మావతి పాండులు అవిశ్వాస కార్యక్రమానికి గైర్హాజరయ్యారు. సమయం దాటి పోతుండడంతో నిబంధనల ప్రకారం ఆర్డీఓ అవిశ్వాసానికి అనుకూలం ఎంతమంది అని అడుగడంతో 16.మంది కార్పోరేటర్లు చేతులు ఎత్తారు. ఒక్కరు కూడా వ్యతిరేకించకపోవడంతో అవిశ్వాసం నెగ్గిందని ఆర్డీఓ వెంకట్‌రెడ్డి ప్రకటించారు. ఈ సమావేశానికి హాజరైన 16.మంది కార్పోరేటర్ల సంతకాలను తీసుకున్నారు. అవిశ్వాసం నెగ్గడంతో కార్పోరేటర్లు అందరూ విజయ దరహాసంను తెలుపుతూ కార్యాల యం నుంచి బయటకు వచ్చారు. విజయం సాధించిన కా ర్పోరేట్లకు అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వారి సంబురాలు అంబరాన్ని అంటాయి.

**ధర్మం గెలిచింది : కార్పోరేటర్లు**

ఒంటెద్దు పోకడలు, అవినీతికి పాల్పడుతున్న మేయర్‌పై తాము పెట్టిన అవిశ్వాస పరీక్షలో "ధర్మం" గెలిచిందని 16.మంది కార్పోరేటర్లు పేర్కొన్నారు. 16.ఫిబ్రవరి రోజే తాము సాంకేతికంగా గెలిచామని, కోర్టు ఇచ్చిన స్టేతో ఇన్నాళ్ల కాలయాపన చేశారని, అవిశ్వాసం జరుగకుండా అనేక అడ్డంకులు సృష్టించినా మేము ఎక్కడా తడబడలేదని, ఎవరి బెదిరింపులకు, బేర సారాలకు లొంగలేదని మా అంతిమ లక్ష్యం అవిశ్వాసంలో నెగ్గడమని, దాన్ని సాధించి చూపించామని 16.మంది కార్పోరేటర్లు రాజేందర్‌రెడ్డి, చంద్రశేఖర్,సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పుష్పమ్మ, మాలతీ నాగ రాజు, లతా ప్రేమ్‌గౌడ్, నిఖిలారెడ్డి, స్రవంతి నరేందర్, అనితా వెంకటేష్, గౌషియా ఖాజా, అస్లాం, భూపాల్‌గౌడ్, ప్రశాంత్ నాయక్, రాము, స్పష్టం చేశారు.

**మా తదుపరి మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ : రాజేందర్‌రెడ్డి**

మా తదుపరి మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ అవుతారని, ఆమెకు మేమంతా సంపూర్ణ మద్దతుగా నిలుస్తామని డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి ప్రకటించారు. మేమంతా సమిష్టిగా ఉన్నామని, మమ్మల్ని విభజించి లబ్దిపొందాలని చూశారని, కానీ మా ఐక్యత ముందు ఎవరి పాచికలు పారలేదన్నారు. కాస్త ఆలస్యమైనా ధర్మమే గెలిచిందని సంతోషం వ్యక్తం చేశారు. ఏ పార్టీలో ఉండాలనేది మేమంతా కలిసి ఓ నిర్ణయం తీసుకుంటామని, త్వరలోనే ఆ విషయంను కూడా ప్రకటిస్తామని తెలిపారు.

**అవిశ్వాసం నెగ్గింది : ఆర్డీఓ**

బండ్లగూడ కార్పోరేషన్‌లో 16.మంది కార్పోరేటర్లు మేయర్‌పై పెట్టిన అవిశ్వాసం నెగ్గిందని రాజేంద్ర నగర్ ఆర్డీఓ వెంకట్‌రెడ్డి కమీషనర్ శరత్‌చంద్రతో కలిసి ప్రకటించారు. 21.మంది కార్పోరేటర్లకు గాను ఈ అవిశ్వాసంలో 16.మంది మాత్రమే పాల్గొన్నారని, మిగితా 5.మంది కార్పోరేటర్లు గైర్హాజరయ్యారని తెలిపారు. గంటన్నర సమయం వేచి చూశామని, అయినా మేయర్ వర్గం నుంచి ఎవరూ రాకపోవడంతో కోరం కన్నా ఎక్కువ మంది సభ్యులతో అవిశ్వాసం నిర్వహించామని, అందరూ అవిశ్వాసంకు మద్దతు తెలిపారని పేర్కొన్నారు. కలెక్టర్ నుంచి తదుపరి ఆదేశాలు వచ్చిన తరువాతనే మేయర్ ఎంపిక ప్రక్రియ జరుగుతుందని ఆర్డీఓ వెంకట్‌రెడ్డి వివరించారు.

## ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రణాళికబద్ధంగా పనిచేయాలి : హన్మంత్‌రెడ్డి



ముఖ్యమంత్రి సమక్షంలో ప్రసంగిస్తున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి

**నిజాంపేట్, మార్చి 21, ప్రభాతవార్త** మల్కాజగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రణాళికబద్ధంగా పనిచేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో మల్కాజగిరి పార్లమెంట్ నియోజకరవ్గ పరిధిలోని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జీలు, బ్లాక్, మండల, మున్సిపల్, కార్పోరేషన్ అధ్యక్షులతో ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి గురువారం జూబిహిల్స్‌లోని మల్కాజగిరి పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజగిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతీ ఒక్కరు ఒక సైనికుడిలా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంత మెజార్టీనైతే ఓడిపోయామో అంతకంటే ఎక్కువ మెజార్టీతో మల్కాజగిరి ఎంపీ అభ్యర్థిని గెలిపించి రేవంత్‌రెడ్డికి కానుకగా ఇస్తామని, అదే విధంగా రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేసుకునే దిశలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేసేలా ముందుండి నడిపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వెం నరేందర్‌రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాస్కిగౌడ్, మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, రంగారెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీత మహేందర్‌రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మల్కాజగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మేడ్చల్ మల్కాజగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పరమేశ్వర్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, పున్నారెడ్డి, జ్యోత్స్న శివారెడ్డి, మేడ్చల్ మల్కాజగిరి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీ, కాంగ్రెస యువ నాయకులు కెపి విశాల్, ఏ బ్లాక్ నాయకులు, బిబ్లాక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ఐసిడిఎస్ సీడీపీఓ జయశ్రీ, సూపర్‌వైజర్ ఉమ**



అంగన్‌వాడి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఐసిడిఎస్ సిడిపీఓ జయశ్రీ, సూపర్‌వైజర్ ఉమ

**ముషీరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సీడీపీఓ జయశ్రీ, సూపర్‌వైజర్ ఉమ అన్నారు. గురువారం హిమాయత్‌నగర్ సెక్టార్ నాంపల్లి ప్రాజెక్టు శ్రీరాంనగర్ అంగన్‌వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం పేరుతో పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపీఓ జయశ్రీ ముఖ్య అతిధిగా హాజరై పోషకాహారం గురించి అంగన్‌వాడి టీచర్లతో, ఆయాలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పోషక విలువలతో కూడిన ఆహారంను తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం పౌష్టికా హారంపై ప్రత్యేక దృష్టి పెట్టి అంగన్‌వాడీల ద్వారా అందిస్తోందని, అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## అప్పారి త్యాగం చిరస్మరణీయం

**-టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షకార్యదర్శులు కే.జంగయ్య, చావ రవి**



అప్పారి వెంకటస్వామికి నివాళులర్పిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నేతలు

**ముషీరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** ఐక్య ఉపాధ్యాయ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి త్యాగం చిరస్మరణీయమని టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు కే.జంగయ్య, చావ రవి కొనియాడారు. గురువారం దోమలగూడలోని యూటీఎఫ్ కార్యాలయంలో అప్పారి వెంకటస్వామి 23వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారి వెంకటస్వామి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో సమైక్య ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణం కోసం 18 సంవత్సరాల సర్వీసును వదులుకున్న త్యాగధనుడు అప్పారి వెంకటస్వామి అని గుర్తుచేశారు. అప్పారి వంటి మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుతూ ఆయన ఆదర్శాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఏ. సింహాచలం, నాయకులు శ్యాంసుందర్, శారద, బుచ్చి రెడ్డి, నరసింహారెడ్డి, రామకృష్ణ, భాస్కరరావు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిసిలకు 10సీట్లు కేటాయించాలి

**-టిఎస్‌పిఎస్సీకి పూర్తిస్థాయి సభ్యులను నియమించాలి**

**-బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య**



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, భరత్‌కుమార్ తదితరులు

**హైదరాబబాద్, మార్చి 21,ప్రభాతవార్త:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిసిలకు అన్నిపార్టీలు 10సీట్లు ఇవ్వాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం కాచిగూడలో బిసియువజన సంఘం జాతీయ అధ్యక్షులు గవ్వల భరత్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు బిసిలకు తక్కువ సీట్లు ఇచ్చాయని ...గెలుపుగుర్రాల పేరుతో బిసిలకు అన్యాయం చేశాయన్నారు. కావున ఈసారైనా గెలుపు అవకాశం ఉన్న బిసిలీడర్లకు ఎంపిలుగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బిసి ఉద్యమాన్ని ఉదృతం చేయడంలో భాగంగా ఈనెల 23నుంచి బిసిల జోడోయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఊరూరా తిరిగి బిసిలను జరుగుతున్న అన్యాయాల్ని ఆయా కులాలకు వివరిస్తామన్నారు. అలాగే టిఎస్‌పిఎస్సీలో పూర్తి స్థాయి కమిటీ లేకుండానే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తున్నారని సగంమందితోనే చేయడం వెనుక ఉన్న అంతర్యమేంటని ప్రశ్నించారు. ఒకచైర్మన్ పదిమంది సభ్యులు ఉండాల్సిన దగ్గర కేవలం 5గురు సభ్యులనే నియమించాలని మిగతావారిని కూడా నియమించాలని అందులో బిసిలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అన్నిపార్టీలు బిసిడిమాండ్లపై విధాన ప్రకటన చేసి తమమెనిఫెస్టోలో ప్రకటించాలని 15లక్షల ఉద్యోగాలు ప్రకటించిన పార్టీలకే తమమద్దతు ఉంటుందని కృష్ణయ్య తెలిపారు.ఈసమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, రాజేందర్, అంజి, సుధాకర్, వేముల రామకృష్ణ, అనంతయ్య, పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు



అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వివేకానంద, ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి

**నిజాంపేట్, మార్చి 21, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నయోజకవర్గంలోని సూరారం కట్ట మైసమ్మ దేవాలయంలో, దురిగల్‌లోని సింగాపురం మైసమ్మ దేవాలయంలో గురువారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద, మల్కాజగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, పాక్స్ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారులకు ఈఈ పేస్కేల్‌తో సమానంగా ఉండే అంశాన్ని ప్రభుత్వానికి నివేదిస్తా

**-పిఆర్‌సి చైర్మన్ ఎన్.శివశంకర్**



పిఆర్‌సి చైర్మన్ ఎన్.శివశంకర్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ చైర్మన్ బి.కృపాకర్‌రెడ్డి, ప్రెసిడెంట్ డాక్టర్ వైద్యనాథ్ తదితరులు

**చిక్కడపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వ్యవసాయ అధికారులకు సంబంధించిన చేసిన సూచనలను ప్రభుత్వానికి నివేదిస్తానని పిఆర్‌సి చైర్మన్ ఎన్. శివశంకర్ పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పే స్కేల్‌తో సమానంగా ఉండాలని కోరుతూ తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ చైర్మన్ బి.కృపాకర్‌రెడ్డి, ప్రెసిడెంట్ డాక్టర్ వైద్యనాథ్ నేతృత్వంలో ప్రతినిధి బృందం విశ్రాంత ఐఎఎస్ అధికారి ఎన్.శివశంకర్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించింది. అదే విధంగా వ్యవసాయ అధికారికి వాహన సదుపాయం కల్పించాలని కమిషన్‌ను కోరారు. పిఆర్‌సి కమిషన్‌ను కలిసిన వారిలో సంఘం ప్రధాన కార్యదర్శి జి.కృపాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శశిధర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి మానస పాల్గొన్నారు.


**IN THE COURT OF HON'BLE II ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURTS AT HYDERABAD**
**O.S.N0•575 of 2022**

**Between:**
Vegiraju Surapu Raju, S/o.Vegiraju Appala Raju, R/o. 31/2 3RT, Vijayanagar Colony, HYDERABAD - 500 075.
••• Plaintiff

**And**
Kuttadi Srinivas, S/o.late.K.Srinivas, R/o.H.No.2-252, Sri Ram Nagar Colony, Jawahar Nagar Near Indus World School, Shameerpet Mandal, JJ Nagar colony, R.R.District.

**SUMMONS**
Please take notice that the above named Plaintiff filled the above Suit For the recovery of an amount of Rs. along with interest Before the Hon-'ble II ADDITIONAL CHIEF Judege, Hyderabad summons/notices sent to you un served. Hence the Hon'ble Court ordered summons/notices by wayof this publication. The above Suit is posted on 04.04.2024 at 10.30 AM in the above said Court, is Hon'ble Court, you are required to appear before the Hon'ble Court on that day by 10.30 AM either in person or through an advocate or else the matter will be proceeded in your absence.

**// BY ORDER OF THE COURT//**
**V.RADHA KRISHNA SARMA**
**Y.V.S.S.SIVA SARMA,**
**Y.HARIKA**
Advocates,
12-1-331/35, ASIF NAGAR, DATTATREYA COLONY, HYDERABAD-500 028.T.S.



**IN THE COURT OF THE IX ADDL. DISTRICT & SESSIONS JUDGE, R.R.DIST., AT : L.B. NAGAR**
**O.S.No. 637 OF 2022**

**Between:**
**S.Syam Prasad** ...Plaintiff
**And**
**1) Smt.Kasala (Akula) Pentamma** and 8 others ...Defendants

To,
**1) Nageswara Reddy,** S/o.Venkat Reddy, Aged about 45 yrs, Occ: Business, R/o.H.No.14-20-677/107, Vivekananda Nagar, Beside Railway Station, Borabanda, Hyderabad. **(Defendant No.9)**
**2) V.Venkateswara Rao,** V.Koteswara Rao, Aged about 60 yrs, Occ: Business, R/o.H.No.11-5-321/5, Main Bazar, Vijayawada, Krishna District-520 001 **(Defendant No.10)**

Whereas the plaintiff herein have instituted the above suit OS No.637/2022 for declaration, against you and the above suit is posted to **03.04.2024** for your appearance. Take notice that, if you have any objections, you may appear before the IX Addl. District & Sessions Judge, R.R.Dist at L.B.Nagar on **03.04.2024** at 10.30 a.m. either in person or through a counsel duly instructed, failing which the matter will be decided on merits.

**( BY ORDER OF THE COURT )**
Sd/- **N.VENKATESWARA RAO**
ADVOCATE,
HYDERABAD. **Ph.9912111249**



**IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE CUM METROPOLITAN MAGISTRATE AT : MALKAJGIRI**
**O.S.No. 202 OF 2024**

**BETWEEN:-**
1) Smt.KARNAM SAROJAMMA, W/o. late. KARNAM SRI GIRI RAO, Aged about 84 years, Occ: House Hold,
2) Sri. KARNAM KESAVA MURTHY, S/o. late. KARNAM SRI GIRI RAO, Aged about 58 years, Occ: Private Employee, Both are residing at H.No.10-183, Vasanthapuri Colony, Malkajgiri Mandal, Medchal Malkajgiri District.
3) Smt.ANURADHA DESHPANDE, W/o. RAMESH DESHPANDE, D/o late. KARNAM SRI GIRL RAO, Aged about 35 years, Occ: House wife, H.No.10-245/3/1, Vasanthapuri Colony, Malkajgiri Mandal, Medchal Malkajgiri District.
...PLAINTIFFS No.1 to 3
AND
I. The Tahasildar, Malkajgiri Mandal, Medchal Malkajgiri District.
2. The All Concerned
...DEFENDANTS

Sir / Madam,
Please take notice that the above Plaintiffs has filed the above OS for declaration of LEGAL HEIR against the defendants and the same Hand posted on **27-03-2024 (WEDNESDAY)** for appearance, if any one have any kind of objection or claims against the Plaintiffs kindly make it convenient present before the Hon'ble Court at 10.30am personally or through Advocate, if you fail/s to appear the matter will be decided Exparty.

**/By the Order of the Honble Court//**
**(Smt. R.RANJEETHA)**
Advocate
Cell No.9396579936
O/o.29-391/250, Vajpayee Nagar Neredmet, Malkajgiri, M.M.Dist.56



**IN THE COURT OF THE IX ADDL. DISTRICT & SESSIONS JUDGE, R.R.DIST., AT : L.B. NAGAR**
**I.A.No. 330 OF 2022 IN O.S.No. 637 OF 2022**

**Between:**
**S.Syam Prasad** ...Petitioner/ Plaintiff
**And**
**1) Smt.Kasala (Akula) Pentamma** and 8 others ...Respondents/ Defendants

To,
**1) Nageswara Reddy,** S/o.Venkat Reddy, Aged about 45 yrs, Occ: Business, R/o.H.No.14-20-677/107, Vivekananda Nagar, Beside Railway Station, Borabanda, Hyderabad. **(Respondent No.9)**
**2) V.Venkateswara Rao,** V.Koteswara Rao, Aged about 60 yrs, Occ: Business, R/o.H.No.11-5-321/5, Main Bazar, Vijayawada, Krishna District-520 001. **(Respondent No.10)**

Whereas the Petitioner/ Plaintiff herein have instituted the above petition I.A.No.330 of 2022 in OS No.637/2022 for ad interim injunction, against you and the suit and petition are posted to **03.04.2024** for your appearance. Take notice that, if you have objection, you may appear before the IX Addl. District & Sessions Judge, R.R.Dist at L.B.Nagar on **03.04.2024** at 10.30 a.m. either in person or through a counsel duly instructed, failing which the matter will be decided on merits.

**( BY ORDER OF THE COURT )**
Sd/- **N.VENKATESWARA RAO**
ADVOCATE,
HYDERABAD. **Ph.9912111249**



**IN THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -1 AT HYDERABAD**
**3rd Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**
**CORRIGENDUM**
We published Substituted Service of Summons Under Rule 23(Viii) of DRT (Procedure) Rules, 1993 by way of paper publication in "Vaartha" Telugu Daily New Paper, Hyderabad edition on 17.03.2024. Please read correct order No. as **O. A No. 336 of 2023** instead of O.S No.336 of 2023.
**Other contents remains unchanged.**



**IN THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -1 AT HYDERABAD**
**3rd Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**
**CORRIGENDUM**
We published Substituted Service of Summons Under Rule 23(Viii) of DRT (Procedure) Rules, 1993 by way of paper publication in "Vaartha" Telugu Daily New Paper, Hyderabad edition on 17.03.2024. Please read correct order No. as **O. A No. 335 of 2023** instead of O.S No.335 of 2023.
**Other contents remains unchanged.**

## సిఎం సోదరుడు కొండల్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డిలను కలిసిన తీగల



సిఎం సోదరుడు కొండల్‌రెడ్డిని కలిసిన తీగల కృష్ణారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, మార్చి 21 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో ఇటీవల చేరిన మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే, హైదరాబాద్ నగర మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్‌రెడ్డిలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని, సిఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన తమ అనుచరవర్గమైన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బొర్ర జగన్‌రెడ్డి, మద్ది కరుణాకర్‌రెడ్డి, ఖిలా మైసమ్మ టెంపుల్ మాజీ ఛైర్మన్ భూపాల్‌రెడ్డి, నాయకులు బేర బాలకిషన్, దూడల సుధాకర్‌గౌడ్, ఆకుల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం



కాలనీ సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ లచ్చిరెడ్డి వినతి పత్రం సమర్పిస్తున్న కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు

**వనస్థలిపురం, మార్చి 21 ప్రభాతవార్త:** బి.యన్.రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నూతన కమిటీని నియమించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాదపూర్వకంగాకలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం నూతన కమిటీ కాలనీ అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఇందుకు స్పందించిన కార్పొరేటర్ త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుల రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఉపేందర్‌రెడ్డి, కోశాధికారి రవీందర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి ప్రసాద్, నాగమణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, భూపతిరెడ్డి అడ్వైజర్స్ రంగారెడ్డి, రాధాకృష్ణ, కృష్ణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి భారీ మెజార్టీ

**ఎల్.బి.నగర్, మార్చి 21 ప్రభాతవార్త:** రానున్న పార్లమెంటు ఎన్నికలలో బిజెపికి సరూర్‌నగర్ డివిజన్ నుంచి భారీ మెజార్టీ లక్ష్యంగా పనిచేస్తామని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్ పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ బిజెపి కన్వీనర్‌గా పార్టీ బాధ్యతలు అప్పగించిన సందర్భంగా గురువారం సరూర్‌నగర్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. సరూర్‌నగర్ డివిజన్‌లో రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో డివిజన్‌లో 15000 ఓట్లే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి సాధిస్తామన్నారు. మరోసారి నరేంద్రమోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.

## క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచుతాయి : భాష్యం జడ్ఇఓ అంకమ్మరావు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న అంకమ్మరావు

**ఎల్.బి.నగర్, మార్చి 21 ప్రభాతవార్త:** క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచుతాయని భాష్యం పాఠశాల జోనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అంకమ్మరావు పేర్కొన్నారు. ఆర్కేపురం భాష్యం లిటిల్‌ఛాన్స్ జోనల్ క్రీడా పోటీలో కొత్తపేటలో నిర్వహించారు. క్రీడా పోటీలలో పరుగు పందెం త్రో బాల్ లో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులకు అంకమ్మరావు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహించాలని ఉద్దేశంతోనే క్రీడా పోటీలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెనుకబడిన తరగతుల కులాల అభ్యున్నతికి పాటు పడాలని ఎంబిసి ఛైర్మన్‌కు వినతి



ఎంబిసి ఛైర్మన్ జైపాల్‌ను సన్మానిస్తున్న వడ్డెర సంఘం నాయకులు

**తుర్కయాంజాల్, మార్చి 21 ప్రభాతవార్త:** ఎంబీసీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా జైరిపెటి జైపాల్ నియమితులవడంతో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ ఆధ్వర్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దేరంగుల కృష్ణతో వెళ్లి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం వడ్డెర కులాలను గుర్తించి జైపాల్‌కు రాష్ట్ర ఎం.బి.సి. ఛైర్మన్ పదవి ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. వెనుకబడిన తరగతుల కులాల అభ్యున్నతికి పాటుపడాలని ముఖ్యంగా వడ్డెర జాతి అబ్యున్నతికి తోడ్పాడాలని మా లాంటి యువ నాయకులకు అండగా ఉండాలని కోరారు. అనంతరం జైపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి వెనుకబడిన తరగతుల అబ్యున్నతికి తను తప్పకుండ తోడ్పాటు అందిస్తానని అభివృద్ధికి కృషి చేస్తానని, అదేవిధంగా నా వడ్డెర జాతికి నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. వడ్డెరుల డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తానన్నారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు మంజాల నాగేష్, వరికుప్పల యాదయ్య, గండికోట యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాతృ వియోగంలో ఉన్న బిఆర్ఎస్ నేతకు ఎమ్మెల్యే సబితారెడ్డి పరామర్శ



యెంగల యాదగిరిని పరామర్శిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, మార్చి 21 ప్రభాతవార్త:** మాతృ వియోగంలో ఉన్న మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు యెంగల యాదగిరిని గురువారం మహేశ్వరం ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. యాదగిరి నివాసానికి వచ్చిన ఎమ్మెల్యే ఆయన తల్లి యెంగల నర్సమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం యాదగిరిని పరామర్శించి ధైర్యం చెప్పారు. సబితారెడ్డితో పాటు పలువురు కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## సాయిబాలాజీలో సీనియర్ సిటిజన్స్‌కు సన్మానం

**సరూర్‌నగర్, మార్చి 21 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సాయిబాలాజీ హోమ్స్‌లో పదవీ విరమణ పొందిన ప్రభుత్వోద్యోగులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి వివిధ హోదాల్లో పని చేసి పదవీ విరమణ చేసిన పలువురిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రమాశంకర్, శ్రీరామ శర్మ, చంద్రయ్య, ప్రకాశ్, కిశోర్, చెన్నయ్య, పవన్, నందికిశోర్, గిరి ప్రసాద్, శ్రీకాంత్, నంద కిశోర్, అరుణ్‌గౌడ్, వెంకటేశ్, రాజుగౌడ్, రేవంత్, కృష్ణ, రమణ, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ట్రస్మా సభ్యత్వాలను పెంచాలి : రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్



కెవిఆర్ మూర్తిని సన్మానిస్తున్న ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్

**సరూర్‌నగర్, మార్చి 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ట్రస్మా సభ్యత్వాలను పెంచాలని తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.మధుసూదన్ పిలుపునిచ్చారు. మీర్‌పేట్ జిల్లెలగూడ ఓల్డ్ గాయత్రీనగర్‌లోని మెగాసిటీ గ్రామర్ స్కూల్‌లో రంగారెడ్డి జిల్లా ట్రస్మా నుండి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గానికి ఎన్నికైన వారి పదవీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ట్రస్మా అధ్యక్షుడు సిద్దాల లార్డ్స్ బీరప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధుసూదన్ రాష్ట్ర సంఘం అసోసియేట్ అధ్యక్షునిగా ఎన్నికైన బొళ్ళ శ్రీకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన మెగాసిటీ కెవిఆర్ మూర్తి, జాయింట్ సెక్రటరీ ఎన్నికైన చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షునిగా ఎన్నికైనడివిఎన్ స్వామి, సలహాదారులుగా ఎన్నికైన గోపాల్‌రెడ్డి, వెంకటయ్య చారిలచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి ప్రైవేటు పాఠశాలలు కృషి చేస్తున్నాయనీ అయితే రాష్ట్రంలో 10,500 పై చిలుకు గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలు ఉంటే కేవలం ట్రస్మాలో 5 వేల సభ్యత్వాలు మాత్రమే ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ట్రస్మా సభ్యత్వాలను పెంచాలని ఆయన సూచిం చారు. అదే విధంగా ఆయన పలు విషయాలపై దిశానిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.రమేష్‌రావు, జిల్లా కోశాధికారి మల్లెల శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి ఎం.గుల్నాని, ఉపాధ్యక్షురాలు అనిత, బాలాపూర్ మండల ట్రస్మా అధ్యక్షురాలు టోని మాథ్యూ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు అన్యాయం చేయొద్దు : శంకర్

**ఎల్.బి.నగర్, మార్చి 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు అన్యాయం చేస్తున్నా రాజకీయ పార్టీలు అన్యాయం చేస్తే సహించేది లేదని మాదిగ సంఘం నాయకుడు బిపంగి శంకర్ హెచ్చరించారు. బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇతర పార్టీలో మాదే మాదిగలకు ప్రాధాన్యత కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగలకు అన్యాయం చేసిన బిఆర్ఎస్ పార్టీకి గత ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పారు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ స్థానికేతరులకు పార్లమెంట్ టికెట్ కేటాయిస్తే ఉద్యమం ఉద్రిక్తతం చేస్తామని హెచ్చరించారు. అన్నీ పదవులు మాలలకు కేటాయిస్తే మాదిగల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నో సేవలు అందిస్తున్న సంపత్‌కుమార్‌కు నాగర్‌కర్నూల్ టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దున్న యాదగిరి, సిహెచ్.అనంతం, బి.ప్రకాష్, కృష్ణ బోడ బిక్షపతి పాల్గొన్నారు.

## మృతుడు రమేష్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహకారం అందజేత



నగదు అందిస్తున్న ఎండీ కృష్ణ

**హయత్‌నగర్, మార్చి 21 ప్రభాతవార్త:** హయత్‌నగర్ మదర్‌డెయిరీలోని ప్రీ ప్యాక్ సెక్షన్‌లో వర్కర్‌గా పని చేస్తూ విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతి చెందిన బాచారం రమేష్ కుటుంబ సభ్యులకు కార్మికులు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవడం అభినందనీయమని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ అన్నారు. కార్మికులు తలోచేయి వేసి సమకూర్చిన 22,200 రూపాయలను బుధవారం ఎండీ చేతులమీదుగా మృతుడి భార్యకు అందించారు. కార్యక్రమంలో డీజీఎం శివకుమార్, ఏఓ గఫార్, ఏపిఓ సుధీర్‌రెడ్డి, మురళి, వినయ్, హరిసింగ్‌నాయక్, రాములు, ఆనంద్, నర్సింహ పాల్గొన్నారు.

## బిజెపి ఓబిసి మోర్చా హైద్రాబాద్ పార్లమెంటు ఇంఛార్జిగా శ్రీనివాస్

**సైదాబాద్, మార్చి 21 ప్రభాతవార్త:** బిజెపి ఓబిసి మోర్చా హైద్రాబాద్ పార్లమెంటు ఇంఛార్జిగా చంపాపేటకు చెందిన సీనియర్ బిజెపి నాయకులు రాంపురం శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణాలో పదికి పైగా స్థానాలను బిజెపి గెలుచుకోనుందన్నారు. ఈసారి హైద్రాబాద్‌లో బిజెపి అభ్యర్థి మాధవిలత విజయ ఢంకా మోగించడం ద్వారా సంచలనం సృష్టించనుందని, బిజెపి గెలుపుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంఉంచి పార్లమెంటు ఇంఛార్జిగా నియమించిన పార్టీ అధిష్టానానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు : ఎమ్మెల్యే అహ్మద్ బలాల



ఇఫ్తార్ విందులో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే బలాల, అబ్రార్ తదితరులు

**మలక్‌పేట, మార్చి 21 ప్రభాతవార్త:** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. అజంపుర డివిజన్ ఎంఐఎం నాయకుడు అబ్రార్ ఆధ్వర్యంలో అజంపురలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే బలాల ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ పండుగలు, సంస్కృతి సాంప్రదాయలు ప్రతిబింబిస్తాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఎంఐఎం నాయకుడు అబ్రార్ మాట్లాడుతూ ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సాలెం షాహిద్, నాయకులు అలీం, ఖైసర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల వద్ద స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలి : బాబు శ్రీనివాస్

**మలక్‌పేట, మార్చి 21 ప్రభాతవార్త:** దేవాలయాల వద్ద స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని గ్రేటర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబు శ్రీనివాస్ పేర్కొన్నారు. బాబు శ్రీనివాస్, గ్రేటర్ కాంగ్రెస్ ఓబిసి వైస్ ఛైర్మన్ చౌకి రవికుమార్, పోచమ్మ దేవాలయ ప్రతినిధి కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డిలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓల్డ్ మలక్‌పేటలోని శ్రీ రామచంద్రస్వామి ఆలయం, మల్లికార్జున ఆలయం, రేస్ కోర్సులోని హనుమాన్ దేవాలయం, శ్రీ పోచమ్మ దేవాలయాల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. దేవాలయాలవద్ద ప్రమాదాలు జరుగకుండా వెంటనే సంబంధిత అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని బదిరుల వాకింగ్ పార్కులో మరుగుదొడ్లు శుభ్రంగా లేకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుండడం తో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

## అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు : రమేష్



నామినేషన్ పత్రాలు అందజేస్తున్న రమేష్

**ఎల్.బి.నగర్, మార్చి 21 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా కోర్టు అవరణంలో రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి జిల్లా రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. తన మద్దతు దరలతో కలిసి పెద్ద ఎత్తున నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు. ప్రతిఒక్క న్యాయవాది తన అభ్యర్థిత్వాన్ని బలపరిచి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఈగల సురేష్, శేషగిరిరావు, ముత్యంచారి, భగీరథ, శ్రీశైలం, నర్సింహ్మా, జలకం కిషోర్, విఘ్నేష్, కైసర్, వీర్‌నాయక్, పెద్దవూర సైదులు, బానోత్ శ్రీనునాయక్, కొమరయ్య, రామారావు, రాజేంద్ర ప్రసాద్, బసవరాజ్, ప్రదీప్‌ముదిరాజ్, శిరీష, విజయకుమారి, లలిత, రామచందన, అశ్విని, భాగ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు



కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి తదితరులు

**హయత్‌నగర్, మార్చి 21 ప్రభాతవార్త:** బంజారా కాలనీలో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు.గురువారం ఆయన కాలనీలో పర్యటించి డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆయనకు సమస్యను వివరించారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో తరుచూ మురుగునీరు మ్యాన్‌హోళ్లనుంచి పొంగిపొర్లుతోందని, దీని వల్ల దోమలు ఎక్కువై, దుర్గంధం కూడా వ్యాపిస్తోందని సమస్యను వివరించారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి త్వరలోనే మెరుగైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ నిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బాలునాయక్, శంకర్‌నాయక్, భరత్ పాల్గొన్నారు.

## గరీబోళ్లకు ఉప్పల ఫౌండేషన్ అండ



పుస్తెమట్టేలు అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

**ఎల్.బి.నగర్, మార్చి 21 ప్రభాతవార్త :** గరీబోళ్లకు ఉప్పల ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని ఉప్పల ఫౌండేషన్ ఛైర్మన్ రాష్ట్ర పర్యటకశాఖ అభివృద్ధి మాజీ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు. ఇద్దరు అనాద అమ్మాయిలకు, ఇద్దరు వికలాంగుల కూతుళ్ల వివాహనికి ఉప్పల ఫౌండేషన్ చేయూతను అందిస్తూ రుచికా, మల్లేశ్వరి, శ్రావణి, మౌనిక గురువారం వారికి ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పుస్తెమట్టేలు, దుస్తులను నాగోల్ లోని ఉప్పల కార్యాలయంలో కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల మాట్లాడుతూ ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 26 సంవత్సరాలుగా నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయిల పెళ్లిళ్లకు మంగళసూత్రం,మెట్టెలు,చీరె, గాజులు విరాళం..ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోటగిరి చంద్ర శేఖర్, సునీత, యాదయ్య, స్వరూప, మల్లేష్, వెంకటేష్, చంద్రశేఖర్ గుప్తా, ఎం శంకర్ గుప్తా, చంద్రశేఖర రావు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పాలన భేష్ : పారిజాత



సిఎం రేవంత్‌రెడ్డిని సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న పారిజాత నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, మార్చి 21 ప్రభాతవార్త:** తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల సమర్థవంతమైన పాలన పూర్తి చేసుకున్న సందర్భాన గురువారం మహేశ్వరం నియోజకవర్గం నుండి పారిజాత, బడంగ్‌పేట్ మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి దంపతులు సిఎంను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి షేర్-ఎ-తెలంగాణ జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సిఎం నాయకత్వంలో ప్రభుత్వం ప్రజలకిచ్చిన గ్యారంటీ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 14 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బాల్‌నింగని జంగయ్య, పన్నాల రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం : అరవింద్‌శర్మ



సమావేశంలో మాట్లాడుతున్న అరవింద్‌శర్మ

**ఎల్.బి.నగర్, మార్చి 21 ప్రభాతవార్త:** చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం అని మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ పేర్కొన్నారు. గ్రీన్‌హిల్స్‌కాలనీ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 24న మీర్‌పేట్ ఎస్వైఆర్ గార్డెన్స్‌లో నిర్వహించే సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవులు అనుభవించి పార్టీ మారడం బాధాకరమన్నారు. వందరోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇంతవరకు రైతుబంధు ఇవ్వలేకపోయాదని అన్నారు. కెసిఆర్ హాయంలో వేసిన 30,000ఉద్యోగ నోటిఫికేషన్‌లను, తమ ప్రభుత్వమే నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చామనడం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నాయకులు రామాచారి, కొండ్ర శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, వెంకటేష్‌గౌడ్, కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, దుబ్బాక శేఖర్, జగన్, వాజిద్‌పటేల్, బాలునాయక్, బుజ్జి బాయి, కల్పన, హేమ, రేవతి, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలి : పవన్‌కుమార్



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్ తదితరులు

**ఎల్.బి.నగర్, మార్చి 21 ప్రభాతవార్త:** ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ గాయత్రిపురం కాలనీ, నాగేశ్వర్‌రావు కాలనీ, ఎస్ఆర్ఎల్, సత్యనగర్‌కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డుపై బాక్స్ డ్రైనేజ్ పనులు మధ్యలో ఆగిపోవడంతో రోడ్డుపై మట్టి కుప్పలు పేరుకుపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు గురువారం కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు స్పందించిన కార్పొరేటర్ అధికారులతో మాట్లాడి వెంటనే జెసిబితో మట్టి కుప్పలు తొలగింప చేశారు. త్వరలో బాక్స్ డ్రైనేజ్‌పనులు పూర్తి అయిన చోట నూతన సీసీ రోడ్డు నిర్మించేందుకు చర్యలు చేపడతామన్నారు. నిలిపివేసిన బాక్స్ డ్రైనేజ్ పనులు త్వరగా పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రానీనాథ్‌రెడ్డి, సుందర్‌నారాయణ, అశ్విన్‌సింగ్, కొత్త తిరుమల, రాజు పాల్గొన్నారు.

## మూగ జీవుల దాహార్తిని తీర్చేందుకు ఈ నెల 24న పిచ్చుక గూళ్ళు, తొట్టెల పంపిణీ

**వనస్థలిపురం, మార్చి 21 ప్రభాతవార్త :** ఎండాకాలం మూగ జీవుల దాహార్తిని తీర్చేందుకు కాలనీ వీధుల్లో నీటి తొట్టెలు, డాబాలపైన పక్షుల నీళ్ల కొరకు మట్టి మూకుళ్ళు, పిచ్చుకల ఆశ్రయం కొరకు మట్టితో చేసిన పిచ్చుకల గూళ్ళను, వాటి ఆహారం కొరకు కొర్రలు, సజ్జలు, రాగులు తదితర గింజల పొట్లాలను 100మందికి ఈ నెల 24వ తేదీ ఆదివారం బి.ఎన్.రెడ్డి డివిజన్ గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలోని విఓఒ స్కూల్ ప్రాంగణంలో ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, మార్చి 20 ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా 24 సెలవు రోజు కావడంతో పంపిణీకి సిద్ధం చేస్తున్నామని జాగృతి అభ్యుదయ సంఘం ఛైర్మన్ భావన శ్రీనివాస్‌తో పాటు మనోహర్, గద్దె విజయ్‌నేత, పర్యావరణ వేత్త సూర్యకుమారిలు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ప్రకృతి ప్రేమికులు, కాలనీవాసులు వస్తువులు తీసుకోవచ్చని తెలిపారు.



తెలంగాణ పట్టణ మౌలిక సదుపాయాల ఆర్థిక శాఖసంస్థ ఛైర్మన్‌గా నియామకమైన చల్లా నరసింహారెడ్డిని రంగారెడ్డి జిల్లా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పులి నవీన్, బాబు గౌడ్ పాల్గొన్నారు. (ఎల్‌బినగర్, ప్రభాతవార్త)